# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 247 | బుధవారం 03 -09 -2025 | పేజీలు : 12 | వెల-3




## తీరానికి హారం



- లాజిస్టిక్స్ గేట్‌వేగా తూర్పు తీరం
- మన రాష్ట్రమే దానికి కేంద్రం
- ప్రతి 50 కి.మీ.లకు ఒక పోర్టు
- రైల్, ఎయిర్, రోడ్డుతో అనుసంధానం
- లాజిస్టిక్స్ కోసం ప్రత్యేక కార్పొరేషన్
- త్వరలో రెండు కొత్త యూనివర్సిటీలు
- అదానీ లాజిస్టిక్స్ యూనివర్సిటీ,జీఎంఆర్ సివిల్ ఏవియేషన్ వర్సిటీ రాక
- ప్రస్తుతం 6 పోర్టులు, నిర్మాణంలో మరో 4
- షిప్ బిల్డింగ్ తయారీలోనూ ముందుకు
- అమరావతికి త్వరలోనే బుల్లెట్ ట్రైన్
- ఈస్ట్ కోస్ట్ మారీటైమ్ అండ్ లాజిస్టిక్స్ సదస్సులో సీఎం చంద్రబాబు వెల్లడి

## కొప్పర్తికి లక్ష ఉద్యోగాలు

- అక్కడికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాదే
- మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి
- మహిళలను ఎక్కడ గౌరవిస్తే అక్కడే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం
- కడప జిల్లా చింతకొమ్మదిన్నె స్కూల్‌లో తొలి స్మార్ట్ కిచెన్ ప్రారంభించిన లోకేశ్
- మరో 4 వర్చువల్‌గా ప్రారంభం
- టీవీల తయారీ, రెడీమేడ్ దుస్తుల పరిశ్రమలను ప్రారంభించిన మంత్రి



కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. అక్కడకు పరిశ్రమలను తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి వెల్లడించారు. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.2 కోట్లతో నెలకొల్పిన స్మార్ట్ కిచెన్‌ను ఆయన ప్రారంభించారు.



### బంగాళా ఖాతంలో అల్పపీడనం

### క్యాబినెట్‌లో మాజీ నక్సలైట్లు



పోలీసు అమరుల త్యాగాలను అవమానించేలా రేవంత్ వ్యాఖ్యలు: బండి సంజయ్

## ఎరువుల కోసం ఆందోళన వద్దు

- రసాయన ఎరువులు, పురుగు మందులు తక్కువగా వాడే రైతులకు రాయితీలు
- 11 రకాల ఉద్యాన పంటలకు కనీస ధర: సీఎం



రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డిమాండ్ కన్నా



## పంచాయతీలకు 1,120 కోట్లు విడుదల

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,120 కోట్లను విడుదల చేస్తూ ఆర్థికశాఖ చర్యలు తీసుకుంది. గత నెల 26న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓ ప్రకటన చేస్తూ... '15వ ఆర్థిక సంఘం నిధులు సెప్టెంబరు మొదటి వారంలో విడుదలవుతాయి. సీఎం చంద్రబాబు ఆ మేరకు హామీ ఇచ్చారు' అని తెలిపారు. దానికి కార్యరూపం ఇస్తూ... ఆర్థిక శాఖ నిధులను విడుదల చేసింది. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న గ్రామ పంచాయతీలకు ఈ నిధుల విడుదల ఊరటనివ్వనుంది.

## భూ..తాలు!



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ ప్రభుత్వశాఖలకు ఉచితంగా కేటాయించిన భూములు చాలా వరకు పరాధీనమయ్యాయి. కేటాయించిన అవసరాలకు బదులు పలువురు నేతల కబ్జాల్లోకి వెళ్లిపోయాయి. పేరుకు బయటకు ప్రభుత్వ శాఖల అవసరాలకు ఉచితంగా కేటాయిస్తే వాటిని అనేకచోట్ల చెరబట్టి దారి మళ్లించేశారు.గత వైసీపీ సర్కారు హయాంలో అలియ నేషన్ పేరిట విలువైన ప్రభుత్వ భూములు వివిధ శాఖల అవసరాలకు ఉచి తంగా

- ఫ్యాన్ కేటాయింపు.. అక్రమాల కంపు
- ప్రభుత్వ భూమి.. ప్రైవేటు లొసుగు
- భూకేటాయింపుల్లో అక్రమాలెన్నో
- గత ప్రభుత్వంలో విచ్చలవిడితనం
- 5,700 ఎకరాలు పరాధీనం
- భూముల్లో వైసీపీ నేతల పాగా
- దృష్టిపెట్టిన కూటమి ప్రభుత్వం
- జిల్లాల వారీగా నివేదికలు సిద్ధం
- అనేక చోట్ల అడ్డగోలు వ్యాపారాలు
- కాకినాడ జిల్లాలో 4,601
- కోనసీమ, తూర్పున 1,100




- బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌తో అయోమయంలో గులాబీ, జాగృతి కేడర్
- ఇన్నాళ్లు కలిసి పని చేసిన గులాబీ, జాగృతి శ్రేణులు
- బీఆర్ఎసలో కొనసాగడమా..? కవిత వెంట వెళ్లడమా..?
- సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్న నాయకులు, శ్రేణులు
- జాగృతిలో కీలక నేతగా ఉన్న దాస్యం విజయ్‌భాస్కర్ బీఆర్ఎస్ వైపే..
- ఇప్పటికే సింగరేణి టీజీబీకేఎస్ నుంచి కవితకు చెక్
- ముఖ్య నేతలతో కవితకు సత్సంబంధాలు అంతంత మాత్రమే
- తాజా పరిణామాలపై ఓరుగల్లు గులాబీ శ్రేణుల్లో ఉత్కంఠ

తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ, కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ ఎపిసోడ్... ఉమ్మడి జిల్లాలో ఉత్కంఠ రాజకీయాలకు తెరతీసింది. ఊహించినట్టుగానే బీఆర్ఎస్ అధిషా'నం కవితను పార్టీ నుంచి గెంటేయడంతో అటు బీఆర్ఎస్, ఇటు జాగ ృతి శ్రేణులు అయోమయంలో పడిపోయాయి. తాజా పరిణామాలతో గులాబీ కండువాతో పాటు జాగ ృతి కండువా కప్పుకుని పని చేసిన నేతలు.. ఎటుపోవాలో తేల్చుకోలేని సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. బీఆర్ఎసలో కొనసాగటమా..? జాగ ృతి వెంట నడవటమా..? అనేది ఉత్కంఠగా మారింది. మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్ సోదరుడు విజయభాస్కర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో జాగ ృతి కీలక నేతగా ఉన్నారు. కవితకు సన్నిహితుడిగా పేరుపొందారు. తాజా పరిణామాల్లో ఆయన గులాబీ పార్టీ వైపే మొగ్గ చూపుతున్నట్లుగా సమాచారం. విభజిత జిల్లాల్లోని కవిత అనుచర నేతల స్టాండ్ ఏమిటనేది ఇంకా తేలాల్సివుంది. బీఆర్ఎసలోని కీలక నేతలు, అసంత ృప్తనేతలు కవిత వెంట నడుస్తారా? అనేది కూడా చర్చనీయాంశంగా మారింది.

### చంద్రన్న జలాలకు జగన్ హారతులు



వైఎస్ జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు 2017లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే క ృషా? జలాలను రప్పించారు. ఇప్పుడు...




- ఎమ్మెల్యేలకు, పార్టీ కేడరుకు మధ్య పెరిగిన అగాధం
- అధికారం వచ్చి ఏడాది దాటినా భర్తీ కాని వైనం
- వలస బ్యాచ్ కే పార్టీలో ప్రాధాన్యం
- ఎమ్మెల్యేలకు, కేడరుకు మధ్య పెరిగిన అగాధం
- రగులుతున్న పసుపుసైన్యం

యువనేత, మంత్రి నారా లోకేశ్ టీడీపీకి భవిష్యత్తు ఆశాకిరణం. కార్యకర్తల కోసం ఎంతకైనా తెగిస్తారని ఆయనకు పేరుంది. అందుకే తక్కువ కాలంలోనే కేడరు లోకేశను సొంతం చేసుకుంది. తమ భవిష్యత్ నేతగా ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. అలాంటి నేత మంగళవారం కడప జిల్లాలో పర్యటిస్తున్నారు. మంత్రి హెూదాలో పరిశ్రమలు, కళాశాల, స్మార్ట్ కిచెన్ సెంటర్లను ప్రారంభించనున్నారు.. కేడరు మాత్రం ఈ పర్యటనపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. ముఖ్యంగా నామినేటెడ్ పదవుల కోసం ఎదురు చూస్తున్నవారు తమకు లోకేశ్ భరోసా ఇస్తారని ఆశిస్తున్నారు. జగన్ సొంత జిల్లాలో టీడీపీకి కరుడుగట్టిన పసుపు సైన్యం ఉంది.



# తీరానికి హారం

"తూర్పు తీరం మారీటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా మారుతుంది. దీనికి ఏపీనే కేంద్రంగా ఉంటుంది. పొరుగు రాష్ట్రాల కార్గోను కూడా రాష్ట్రంలోని పోర్టుల ద్వారానే రవాణా చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టును ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. ప్రతి పోర్టునూ రైలు, ఎయిర్, రోడ్డు మార్గాలతో అనుసంధానిస్తూ మాస్టర్‌ప్లాన్ రూపొందించనున్నట్టు తెలిపారు. విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్‌లో మంగళవారం జీఎఫ్ఎస్‌టీ, మారీటైమ్ గేట్‌వే సంయుక్తంగా నిర్వహించిన 'ఈస్ట్ కోస్ట్ మారీటైమ్ అండ్ లాజిస్టిక్స్ సమ్మిట్'కు ఆయన హాజరయ్యారు. లాజిస్టిక్స్ కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేసి, పాలసీని రూపొందిస్తామన్నారు. దీనికి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి 15 నుంచి 20 మందితో ఒక కమిటీని ఏర్పాటుచేయాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. అమరావతికి బుల్లెట్ ట్రైన్ వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా అదానీ గ్రూపు లాజిస్టిక్స్ యూనివర్సిటీ ఏర్పాటుచేస్తుందని, అలాగే విశాఖపట్నంలో జీఎంఆర్ సంస్థ సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్‌తోపాటు రిపేర్లు, బ్రేకింగ్ యూనిట్లు, కంటెయినర్ల నిర్మాణానికి ఎవరైనా ముందుకు వస్తే తగిన సహకారం అందిస్తామన్నారు. ఏపీలో పోర్టుల నుంచి కార్గో 90 శాతం బల్క్‌గానే రవాణా జరుగుతోందని, కంటెయినర్ కార్గో కూడా పెంచాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో 1,050 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని, సముద్ర రవాణాలో ఏపీది రెండో స్థానమని, మూడు ఇండస్ట్రియల్ కారిడార్లు ఉన్నందున మరింత అభివ ృద్ధి సాధించవచ్చునన్నారు. లాజిస్టిక్స్ కోసం దీర్ఘకాలిక విధానం తీసుకువస్తామని, వాటికి భూమిని దీర్ఘకాలిక లీజుకు ఇస్తామని వివరించారు. రాష్ట్రంలోని అన్ని విమానాశ్రయాల నుంచి ఎయిర్‌కార్గో పెంచాలని సూచించారు. మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కులకు ప్రాధాన్యం ఇచ్చి, వయబులిటీ గ్యాప్ ఫండింగ్ కూడా ఇస్తామన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు పోర్టుల ద్వారా ఏడాదికి 69 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్, 11 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరుగుతోందన్నారు. భారీ నౌకలు వచ్చేందుకు అవసరమైనంత లోతు 18 మీటర్ల డ్రాఫ్ట్ ఏపీలోనే ఉందన్నారు. నదుల అనుసంధానం ద్వారా కూడా జల రవాణా పెంచుకోవచ్చునన్నారు. ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ వ్యవస్థను అభివ ృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆరు పోర్టులు ఉండగా, మరో 4 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మూలపేట, మచిలీపట్నం, కాకినాడ, రామాయపట్నం.. పోర్టుల వద్ద అనుబంధ పరిశ్రమలు, పోర్టు టౌన్‌షిప్‌ల కోసం పది వేల ఎకరాలు అందుబాటులో ఉందన్నారు.

**డ్రోన్లతో సరుకు రవాణాకు సహకారం** సదస్సుకు ముందు ఆయన వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ భేటీలో 14 మంది పలు సూచనలు చేశారు. అందులో ఒకరు డ్రోన్ల ద్వారా సరుకులను రవాణా చేస్తున్న తమకు సహకారం అందించాలని కోరారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మందులను డ్రోన్ల ద్వారా పంపిస్తుంటే కిలో రూ.80 వరకు పడుతోందని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.. తప్పక ప్రోత్సహిస్తామన్నారు. శ్రావణ్ షిప్పిం గ్ ఎండీ సాంబశివరావు మాట్లాడుతూ.. విమానాల ద్వారా సరుకు పంపడానికి ఏర్పాట్లు చేయాలని, పోర్టులకు కూడా ఇండస్ట్రియల్ ఏరియాల లోకల్ అథారిటీ(ఐలా) పెట్టాలని కోరగా, సీఎం అంగీకరించారు. అనంతరం ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్‌ను ప్రారంభించారు.

# కొప్పర్తికి లక్ష ఉద్యోగాలు

విద్యార్థుల పోషకాహార అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని ఇలాంటి కిచెన్‌ను ఏర్పాటుచేయడం దేశంలోనే తొలిసారి అని తెలిపారు. అనంతరం ఈ జిల్లాలో మరో నాలుగు స్మార్ట్ కిచెన్లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఇక్కడ విజయవంతం అయితే, రాష్ట్రమంతా సెంట్రలైజ్డ్ స్మార్ట్‌కిచెన్లను విస్తరిస్తామని తెలిపారు. సోలార్ విద్యుత్‌ను వాడి ఆధునిక పద్ధతుల్లో ఇక్కడ వంటలు తయారుచేసి చుట్టుపక్కల 136 స్కూళ్లకు ప్రత్యేక వాహనాల్లో పంపించనున్నారు.

వంట కోసం ఆర్వోప్లాంట్ నీటిని వినియోగించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం 10వ తరగతి విద్యార్థినులతో మంత్రి భేటీ అయ్యారు. చింతకొమ్మదిన్నె మండలం కొప్పర్తి ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో నూతనంగా ఏర్పాటు అయిన ఎగ్జిక్యూటివ్ సెంటర్ భవనాన్ని మంత్రి లోకేశ్ ప్రారంభించారు. టీవీలను తయారుచేసే ఎంఎస్ టెక్నోడోమ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌ను, రెడీమెడ్ దుస్తులు తయారుచేసే టెక్సాసానా వరల్డ్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమలను కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, స్థానిక ఎమ్మెల్యే పుత్తా క ృష?చైతన్యరెడ్డితో కలిసి ఆరంభించారు. మహిళలను ఎక్కడ గౌరవిస్తే అక్కడే అక్కడే అభివ ృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. అనంతరం మహిళలతో కలిసి సెల్ఫీ దిగారు. పరిశ్రమ లోపల తిరిగి ఎల్ఈడీ టీవీల తయారీని పరిశీలించారు.

**కార్యకర్తలకు అండగా ఉంటాం: లోకేశ్** కార్యకర్తలకు అండగా ఉంటామని మంత్రి లోకేశ్ తెలిపారు. సీకేదిన్నె మండలం కొలుములపల్లెలో 69వ ప్రజాదర్బార్‌ను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్‌ను కలిసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలి వచ్చారు. ప్రజలు, కార్యకర్తల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం వారితో కలిసి ఫొటోలు దిగారు.

**థ్యాంక్స్ సార్ పుస్తకాల బరువు తగ్గించారు**

**లోకేశ్‌తో భేటీలో విద్యార్థుల సంతోషం** ప్రభుత్వం చేపట్టిన విద్యాసంస్కరణలతో కలుగుతున్న మంచి గురించి మంత్రి లోకేశ్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. "సెమిస్టర్‌వైజ్ టెక్స్ట్‌బుక్ విధానం మాకు ఉపయోగకరంగా ఉంది. దాని నివల్ల పుస్తకాల బరువు తగ్గింది. సోషల్ స్టడీస్‌లోని నాలుగు టెక్ట్స్ బుక్‌లను రెండిటికి కుదించాలి. ఇంగ్లీష్ టెక్స్ట్‌బుక్, సప్లిమెంటరీ కలిపి ఒకటిగా ఇస్తే బాగుంటుంది. సన్నబియ్యం ఇస్తుండడం వలన మధ్యాహ్న భోజనం గతం కంటే బాగుంది. బుక్‌లెట్స్ బాగున్నాయి." అని పేర్కొన్నారు. వారి సూచనలను మంత్రి సానుకూలంగా ఆలకించారు. అనంతరం పెండ్లిమర్రి మండల పరిధిలోని చెర్లోపల్లె పంచాయతీలో రూ.12కోట్లతో నిర్మించిన అధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను లోకేశ్ ప్రారంభించారు. పీఎం ఉష పథకంలో భాగంగా యోగివేమన వర్సిటీలో రూ.20 కోట్లతో నిర్మించనున్న ఆడిటోరియం, నూతన పరిపాలన భవనానికి శంకుస్థాపన చేశారు.

## క్యాబినెట్‌లో మాజీ నక్సలైట్లు

'రాష్ట్ర క్యాబినెట్‌లో మాజీ నక్సలైట్లు ఉన్నారు. నక్సలైట్ పేరును పద్మ అవార్డులకు సిఫారసు చేశారు. నక్సల్స్ భావజాలం ఉన్న వారు విద్యా కమిషన్‌లో ఉన్నారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా అదే సిద్ధాంతానికి చెందిన వ్యక్తి. ఇది యాద ృఛికం కాదు. తెలంగాణ యువతను తిరిగి నక్సలిజం వైపు మళ్లించేందుకు పన్నిన కుట్ర' అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. నక్సలిజం ఒక సిద్ధాంతమని, దాన్ని అంతం చేయలేమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం.. నక్సలైట్ల చేతిలో బలైన వేలాది మంది అమాయక గిరిజనుల, పోలీసు అమరుల త్యాగాలను అవమానించడమేనని అన్నారు. 'హోంమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ముఖ్యమంత్రి తెలంగాణ పోలీసులకు గౌరవం ఇవ్వరా..?" అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో హోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో వచ్చే ఏడాది మార్చి 31లోగా నక్సలిజాన్ని అంతమొందిస్తామని సంజయ్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## చంద్రన్న జలాలకు జగన్ హారతులు

అవే జలాలకు జగన్ హారతులు ఇచ్చి, పూజలు చేశారు. మంగళవారం పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలోని అంబకపల్లె గ్రామంలో గంగమ్మకుంటలో నింపిన క ృష్ణా? జలాలకు జగన్ జలహారతి ఇచ్చా రు. నిజానికి... గత టీడీపీ హయాంలోనే లింగాల కుడికాల్వ నుంచి ఎత్తిపోతల ను ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి హిరోజుపురం వరకు పైప్‌లైన్ వేశారు. తాజాగా... ఆ పైప్‌లైన్‌ను గంగమ్మకుంట చెరువు వరకు పొడిగించారు. ఇందుకోసం అవినాశ్ రెడ్డి తన ఎంపీ నిధుల నుంచి రూ.2.50 కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు ఆ చెరువుకు చేరిన క ృష్ణా? జలాలకే జగన్ పూజలు చేశారు.



# కవిత వెంట నడిచేదెవరు!?

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితపై పార్టీ అధిష'నం వేటు వేయడం కలకలం రేపుతోంది. పార్టీ వ్యతిరేక కలాపాలకు పాల్పడుతుండటంతో కవితను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లుగా బీఆర్ఎస్ అధిష'నం ప్రకటించింది. దీంతో ఉమ్మడి వరంగల్ గులాబీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ జాగ ృతి పేరుతో కవిత బీఆర్ఎసతో కలిసి పని చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ జాగ ృతికి బలమైన కేడర్ ఉండేవారు. మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సోదరుడు దాస్యం విజయ్‌భాస్కర్‌తో పాటు అనేక మంది కీలక నేతలు తెలంగాణ జాగ ృతి కార్యక్రమాలు చేపట్టారు. ఏటా ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించటంతో మహిళలకు బాగా చేరువైంది. విద్యార్థులను కలుపుకుని తెలంగాణ ఉద్యమంలో జాగ ృతి కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ సమస్యలపైన జాగ ృతి కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు. కొన్నేళ్లుగా బీఆర్ఎసతో కలిసి జాగ ృతి కార్యకర్తలు అనేక ఉద్యమాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. అయితే చాలామంది కార్యకర్తలు, నాయకులు జాగ ృతి కార్యక్రమాల్లో పాల్గొంటూనే బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. కవితను పార్టీ నుంచి బహిష్కరించటంతో పార్టీ, జాగ ృతిలో పని చేస్తున్న కేడర్ సందిగ్ధంలో పడిపోయింది. కవిత కొత్తగా పార్టీని ఏర్పాటు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. దీంతో కవితతో పాటు కొత్త పార్టీలోకి వెళ్లాలా? లేక ఉద్యమం నుంచి కొనసాగుతున్న బీఆర్ఎసలోనే ఉండిపోవాలా? అనే అయోయం నెలకొంది.

**కవిత వెంట నడిచేదెవరు..?** పార్టీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్సీ కవితకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్దతుగా నిలిచే బలమైన నాయకులు ఎవరనేది చర్చనీయాంశంగా మారింది. ఓరుగల్లు నుంచి జాగ ృతి కార్యక్రమాలను పర్యవేక్షించే దాస్యం విజయ్‌భాస్కర్.. కవిత వెంట నడిచేందుకు సుముఖంగా లేనట్లుగా సమాచారం. ఇటీవలకాలంలో కవిత నిర్వహించిన చాలా కార్యక్రమాలకు విజయ్‌భాస్కర్ దూరంగానే ఉంటున్నారు. హైదరాబాద్‌లో కవిత ప్రెస్‌మీట్‌కు ఆయన హాజరుకాలేదు. అలాగే ఆయన సోదరుడు వినయ్‌భాస్కర్ బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఉండటంతోపాటు కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విజయ్‌భాస్కర్ గులాబీ గూటిలోనే కొనసాగనున్నారని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. ఇక భూపాలపల్లి జిల్లా నుంచి మాడ హరీషరెడ్డి, మహబూబాబాద్ జిల్లా నుంచి ఎన్.శ్రీకాంత్‌గౌడ్, జాగ ృతి మహిళ రాష్ట్ర కన్వీనర్ మాధవీలత, ములుగు జిల్లా నుంచి రాము, వరంగల్ జిల్లా నుంచి యార బాలక ృష?, హనుమకొండ జిల్లా నుంచి పర్లపల్లి శ్రీశైలం, జనగామ జిల్లా నుంచి మురళి తదితరులు జాగ ృతికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే వీరిలో చాలామందికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న విజయ్‌భాస్కర్.. బీఆర్ఎసలో కొనసాగడానికి మొగ్గ చూపటంతో మిగతా వారి పరిస్థితి ఏమిటనేది చర్చనీయాంశంగా మారింది. భూపాలపల్లికి చెందిన మాడ హరీషరెడ్డి తాను జాగ ృతిలోనే కొనసాగుతానని సోషల్ మీడియాలో ప్రకటించుకున్నారు. మిగతా నేతలు కవిత ఎలాంటి నిర?యం తీసుకుంటుందో అని వేచి చూస్తున్నారని సమాచారం.

కవిత సొంత పార్టీ పెడుతుందా? లేక ఇతర పార్టీలో చేరుతుందా? అనే ఉత్కంఠ జాగ ృతి కార్యకర్తల్లో ఉంది. సొంత పార్టీ పెడితే ఏం చేయాలి..? వేరే పార్టీలో చేరితే ఏం చేయాలనేది కవిత తీసుకునే నిర?యంపై తాము అడుగులు వేస్తామని కవిత జాగ ృతి నేతలు పేర్కొంటున్నారు. గతంలో మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మహబూబాబాద్ మాజీ ఎంపీ కవితలు ఎమ్మెల్సీ కవిత వెంట అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే కవిత బీఆర్ఎసపై చేసిన ఆరోపణలపై మంగళవారం హైదరాబాద్‌లో సత్యవతిరాథోడ్ కౌంటర్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ కీలక మహిళ నేతలు ఎవరూ కూడా కవిత వెంట వెళ్లే అవకాశం లేదని గులాబీ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎసకు చెందిన మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల్లో ఎవరికీ కవితతో పెద్దగా సత్సంబంధాలు లేవు. పార్టీలో చెప్పుకో తగిన నేతలు కూడా కవితతో టచ్‌లో ఉన్నట్లుగా సమాచారం కూడా లేదు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఎమ్మెల్సీ కవిత వెంట నడిచేవారు పెద్దగా ఎవరూ లేరనే చర్చ జరుగుతోంది. అలాగే కవిత సింగరేణిలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస)కు గౌరవ అధ్యక్షురాలిగా కొనసాగారు. ఇటీవల పార్టీలో జరుగుతున్న పరిణామాల ద ృష్ట్యా కవితను గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తొలగించి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అప్పగించారు. అయితే దీంతో కవిత వర్గం వారు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కవిత సింగరేణిలో హెచ్ఎంఎసకు గౌరవ అధ్యక్షురాలిగా నియామకం అయ్యారు. అయితే కవితతో పాటు టీబీజీకేఎస్ నుంచి పెద్దగా హెచ్ఎంఎసలోకి కేడర్ వెళ్లలేదని టీబీజీకేఎస్ నేతలు పేర్కొంటున్నారు. మొత్తంగా కల్వకుంట్ల కవితతో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి బీఆర్ఎస్ నేతలు, అనుబంధ సంఘాల నేతలు బయటకు వెళ్లే అవకాశాలు లేవనే చర్చ జరుగుతోంది.

# ఎరువుల కోసం ఆందోళన వద్దు

అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, ఉల్లి కొనుగోలు తదితర అంశాలపై సీఎం సమీక్ష జరిపారు. ఈ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేరకు, ఏ పంటలు సాగవుతున్నాయో, ఎరువులు వినియోగం ఎంత జరుగుతున్నదో లెక్కలు తీయాలని అధికారులను ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలన్నారు. ఈ సీజన్‌లో 2.02 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని, వాస్తవ డిమాండ్ కన్నా అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు చెప్పారు. గతంతో పోల్చితే ఈసారి 91 వేల టన్నుల యూరియా అదనంగా వచ్చిందని, డీఏపీ 16వేల టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 1.20లక్షల టన్నులు అదనంగా వచ్చాయని వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని అధికారులకు నిర్దేశించారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతుసేవా కేంద్రాల ద్వారా కూడా గణాంకాలు నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని ఆదేశించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోవటానికి వీల్లేదన్నారు. మరోవైపు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన బెర్రీ బోరర్ తెగులుపై తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లోనే ఉంటుందని, దానిని తక్షణమే తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు చెప్పగా, తొలగించిన పంటకు నష్ట పరిహారం చెల్లించి, రైతులను ఆదుకోవాలని సీఎం సూచించారు. ఇతర ప్రాంతాలకు తెగులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలన్నారు. మరోవైపు ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటీ హాళ్లలో ఆరబెట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోలుకు సంబంధించి రూ.54కోట్లు చెల్లింపులు జరిగాయని, మరో రూ.59కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం ద ృష్టికి తెచ్చారు. సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# భూ.. తాలు!

కేటాయించగా,వాటిలో చాలా వరకు ఆపార్టీ నేతలే వాలిపోయి ఎంచక్కా అనుభవి స్తున్నారు. లీజులకు ఇచ్చేసి అడ్డగోలుగా జేబులు నింపేసుకుంటున్నారు. సబ్‌స్టేషన్లు, స్కూళ్లు, సచివాలయాలు, ఆర్‌బీకేలు, బల్క్‌మిల్క్ సెంటర్లకు ఇచ్చిన స్థలాల్లోను పాగా వేసేశారు. ఈ తరహా కబ్జాలపై ప్రభుత్వం తాజాగా ద ృష్టిసారించింది. ఇంతవరకు ఎన్ని భూములు ఇలా కేటాయించరనేదానిపై నివేదికలు రప్పిస్తోంది. గడచిన ఐదేళ్లలో 5,700 ఎకరాల వరకు కేటాయించినట్టు ప్రభుత్వానికి నివేదికలు సిద్ధం చేశారు.

**విలువైన భూములు ఉచితంగానే..**

రెవెన్యూశాఖ ఆధీనంలో ఉమ్మడి జిల్లాలో కోట్ల విలువైన వేలాది ఎకరాల భూములు ఉన్నాయి. వీటిని ప్రభుత్వాలు రకరకాల అవసరా ల పేరుతో వినియోగించుకుంటున్నాయి. ఇతర ప్రభుత్వ శాఖలకు కావాలంటే రెవెన్యూ శాఖ నుంచి ఉచితంగా అలియనేషన్ కింద ప్రభుత్వం కేటాయిస్తూ వస్తోంది. కొన్ని కంపెనీలకు కావా లంటే ధర నిర?యించి వసూలు చేసి వాటికి కేటాయిస్తున్నాయి. ఇలా అలియనేషన్ కింద వివిధ ప్రభుత్వశాఖలకు ఉచితంగా కేటాయి స్తోన్న భూములు కాలక్రమేణా కబ్జాలకు గురవు తున్నాయి. కొందరు పలుకుబడి కలిగిన నేతలైతే ప్రభుత్వ శాఖల పేరుతో భూములు ఉచితంగా కొట్టేసి ఆనక వాటిలో పాగా వేసేస్తున్నారు. వీటిని వ్యాపార అవసరాలకు కేటాయించడం, సొంత వ్యాపారాలకు గోదాములు నిర్మించడం వరకు అనేక అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రధా నం గా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ తరహా అక్రమాలు ఎక్కువగా చోటుచేసుకున్నాయి. అప్పట్లో జగన్ సర్కారు కొత్తగా తెచ్చిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, బల్క్ మిల్క్ కూలింగ్, చిల్లింగ్ కేంద్రా లకు ఉమ్మడి జిల్లాలో విచ్చలవిడిగా కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అలియనేషన్ విధానంలో ఉచితంగా పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీశాఖ, పశుసంవర్థకశా ఖలకు కేటాయించేశారు. కాలువల వెంబడి భూ ములను ఎడాపెడా ఇచ్చిపారేశారు.వీటిని కేటా యించిన అవసరాలకు కాకుండా ఆ ముసుగులో కొందరు వైసీపీ నేతలు మూడు జిల్లాల్లో పలు చోట్ల వాటిలో పాగా వేసేసి సొంత అవసరాలకు వాడుకుంటు న్నారు.దీంతో ప్రస్తుత ప్రభుత్వం వీటిపై కన్నేసింది. గత ఐదేళ్లలో ఏయే శాఖలకు వీటిని ఎంతెంత విస్తీర?ంలో కేటాయించారు? వాటిలో అసలు ఎవరుంటున్నారు? ఆయా శాఖ ల అవ సరాలకు నిజంగానే వీటిని వాడుతు న్నారా? లేదా? అనేదానిపై పూర్తిస్థాయిలో నివే దికలు పంపాలని కోరింది. మండలాల వారీగా ప్రభుత్వ భూములు ఎన్ని ఎకరాలు ఏయేశాఖల కు కేటాయించారో లోతుగా వివరాలు పంపాలని ఆదేశించింది. జిల్లాల వారీగా రెవెన్యూశాఖ ఈ వివరాలు సేకరించి నివేదిక సిద్ధం చేసింది.

**5700 ఎకరాల మాటేమిటి..**

కాకినాడ జిల్లాలో రెవెన్యూ శాఖకు చెందిన వేల కోట్ల విలువైన 4,601 ఎక రాల భూములను వివిధ శాఖల అవసరాలకు ఇప్పటి వరకు ఉచితంగా కేటాయించినట్టు నివేదికలో తేల్చారు. ఉమ్మడి జిల్లాలో ఇదే అత్యధికం. ఇందులో కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పది మండలాల్లో 1,903 ఎకరాలు, పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 2,697 ఎకరాలను ఉచితంగా కేటాయించారు. ఒక్క కాకినాడ రూరల్ మండలం లోనే వేల కోట్ల విలువైన 1,483 ఎకరాలు భూములను వివిధ ప్రభుత్వ శాఖల అవసరాల ముసుగులో ఉచితంగా కేటాయించేశారు. వీటిలో ఎక్కు వగా గత వైసీపీ హయాంలో కేటాయించినవే ఉన్నాయి. ప్రభుత్వశాఖలకు కేటాయించిన ఈ భూములను కొందరు వైసీపీ నేతలు తమ పలుకుబడితో కబ్జా చేసేసి సొంతంగా వాడుకుంటున్నారు. కొందరైతే ఏకంగా ప్రైవేటుగా గోదాములు నిర్మించి అద్దెలకు ఇచ్చేసుకున్నారు. మరికొందరు లీజులకు ఇచ్చేశారు. కానీ భూమి పొందిన ప్రభుత్వ శాఖలు మాత్రం కిమ్మనడం లేదు. తొండంగి మండలంలో 2,405ఎకరాల్లో సగానికి పైగా కాకినాడ సెజ్ కు కేటాయించారు. మరికొంత పోలవరం కాలువ, సబ్‌స్టేషన్లకు కేటాయిం చారు. వీటిలోను అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. కోనసీమ జిల్లాలో గడచిన ఐదేళ్లలో 479 ఎకరాల వరకు కేటాయించారు. ఇందులో జల వన రులు, పంచాయతీరాజ్, ట్రాన్స్‌కో, పంచాయతీశాఖలకే అధికంగా ఉన్నాయి.

# నామినేటెడ్ పోస్టులు ఎప్పుడు?..

పదవులగత ఏడాది జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కూటమికి ఏడు అసెంబ్లీ సీట్లు కట్టబెట్టారు. తరువాత జరిగిన మహానాడు సూపర్ సక్సెస్ అయింది. ఇటీవల పులివెందుల, ఒంటిమిట్ట. జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో జగన్ కు మైండ్ బ్లాక్ చేసేలా టీడీపీకి పట్టం గట్టారు. టీడీపీపై, ఇటు పార్టీపై అభిమానం చూపుతున్నారు. అయితే అదే స్థాయిలో నామినేటెడ్ పోస్టుల భర్తీలో జిల్లాలోని కరుడుగట్టిన ఫ్యాన్స్ కు న్యాయం చేయకపోవడంతో కేడరు నిస్తేజంగా ఉంది. కోసం వెయిటింగ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. అయితే కొన్ని చోట్ల టీడీపీ ఎమ్మెల్యేలు /ఇన్చార్జీలు కేడరు మధ్య భారీ గ్యాప్ వచ్చింది. తొలి ఆరు నెలల వరకు బాగున్నా తరువాత ఒక్కసారిగా కేడరులో ఆసంత ృప్తి రగులుకుంది. కొందరు ఎమ్మెల్యేల తీరు మరీ అధ్వాన్నంగా ఉంది. టీడీపీ కేడరు కష్టపడితే గెలిచామన్న విషయాన్ని వదిలేసి తమ స్వశక్తితోనే గెలిచామనే స్థాయికి వచ్చేశారు. కేడరును పూర్తిగా వదిలేశారు. ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడంతా టీడీ పీలో ఇలాంటివారిదే పెత్తనం. దీంతో ముఖ్యంగా బలిజ, బీసీ, ఎస్టీ కులాల్లో అసంత ృప్తి ఉంది. వారిని పట్టించుకోవడం వదిలేసి ఒక సామాజికవర్గాన్నే నెత్తి మంత్రి నారా లోకేశ్కు స్వాగతం పలుకుతున్న మంత్రి సవిత, పుత్తా చైతన్య రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, వరదరాజులరెడ్డి, మాధవిరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, భూపేశ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, విజయమ్మ, సురేశ్ నాయుడు తదితరులున పెట్టుకుంటున్నారని అంటున్నారు. ఈ వ్యవహా రా న్ని పట్టించుకోకపోతే ఆ ప్రభావం రాబోవు రోజుల్లో కనిపిస్తుందని టీడీపీ అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

**సమన్వయం ఏదీ?** సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఏడు సీట్లు కట్టబెట్టారు. ఏడాది పాలనపై జనంలో మంచి అభిప్రాయం ఉంది. అయితే ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివ ృద్ధి గ్రౌండ్ స్థాయిలోకి వెళ్లడంలేదు. పసుపుజెండా కనిపిస్తే చెవి కోసుకునే కేడరును అంతా ఇప్పుడు నేతలు పట్టించుకోవడంలేదు. వారిని నిర్వీర్యం చేశారు. దీంతో పాటు జిల్లాలో టీడీపీ నాయకుల మధ్య సమన్వయం, సఖ్యత లేదు. టీడీపీలో ఉన్నత పదవులు పొందిన మాజీ ఎమ్మెల్సీ సతీశ్ రెడ్డి ఇప్పుడు చంద్రబాబు, లోకేశ్ ను లక్ష్యంగా ఘోరంగా విమర్శలు చేస్తున్నారు. ఆ విమర్శలను జిల్లాలో టీడీపీ నేతలు తిప్పికొట్టలేక పోతున్నారు.. బీటెక్ రవి మాత్రమే కౌంటరు ఇస్తుండగా మిగతా నేతలంతా చేతులెత్తేశారు. ఇక సూపర్ సెక్స్ ఇతర పథకాల అభివ ృద్ధిపై వైసీపీ నేతలు అటు నేరుగా మీడియా, సోషల్ మీడియాలో విమర్శలు చేస్తున్నప్పటికీ ధీటుగా బదులివ్వకపోవడం గమనార్హం. మహానాడు మినహాయిస్తే టీడీపీలో ఒక్క ప్రోగ్రాం కూడా వేదికపై లేదు. తెలుగుగంగ ప్రాజెక్టు, సాగునీరు, చేనేతలకు ఉచిత విద్యుత్.. ఇలా ఎన్నో కార్యక్రమాలు ఉన్నప్పటికీ కూడా ఒక్క కార్యక్రమం చేసి జగన్ బ్యాచ్ కు దీటుగా ఇప్పటి వరకు సమాధానం చెప్పలేదు. కడప జిల్లాలో కేవలం సిక్స్ అవర్స్ పాలిటిక్స్ చేస్తారనే చర్చ ఆ వర్గాల్లో ఉంది. పగలు టీడీపీతో రాత్రి వైసీపీ బ్యాచ్లో ఉంటారనే ప్రచారం ఉంది. జగన్ హయాంలో మంత్రి నారా లోకేశ్ ను ఓ. యూట్యూబ్ స్టార్ ఘోరంగా విమర్శించారు. ఆ స్టార్ తో ఓ నేత డీల్ చేసుకున్నారన్న చర్చ ఉంది. వచ్చే ఎన్నికలకు జిల్లాలో పార్టీ బలోపేతం చేయా లంటే ముఖ్యంగా రాజకీయంగా అందరినీ ఏకతా టిపైకి తెచ్చుకోవాలి. జగన్ చేయని అభివ ృద్ధిని చేసి చూపించాలి. పులివెందులపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలి. పార్టీలోని చీడ పురుగులను, వైసీపీతో రాత్రిపూట అంటకాగే బ్యాచ్ను తీవ్రంగా మందలించాలి. లేదా పార్టీ కార్యక్రమాలకు అలాంటి వారిని దూరం పెట్టాలి. టీడీపీ వీరాభిమానులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

ఉత్తర ఒడిశాకు ఆనుకుని వాయవ్య బంగాళాఖాతంలో మంగళవారం ఉదయం అల్పపీడనం ఏర్పడింది. ఇది వచ్చే 24 గంటల్లో తీవ్ర అల్పపీడనంగా మారుతుందని, ఆ తర్వాత ఉత్తర ఒడిశాలో తీరం దాటి పశ్చిమ వాయవ్యంగా పయనిస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో మంగళవారం ఉత్తరాంధ్రలో అనేకచోట్ల వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తాలో అనేక చోట్ల, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరాంధ్రలో అక్కడక్కడ భారీవర్షాలు పడతాయంది. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళిలో 9.3, వజ్రపుకొత్తూరులో 8.1, చినబాడాంలో 7.9, పలాసలో 7, రావివలసలో 5.6, హరిపురంలో 5.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. తీరం వెంబటి గంటకు 40-60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లొద్దని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. బుధవారం శ్రీకాకుళం, అల్లూరి, మన్యం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో ఎగువన కురిసిన వర్షాలకు ఏలూరు జిల్లాలో తమ్మిలేరు, ఎర్రకాల్వలకు వరద పోటెత్తింది. మంగళవారం ఉదయం నాగిరెడ్డిగూడెం డ్యామ్ నుంచి 2,700 క్యూసెక్కులను తమ్మిలేరు మీదుగా విడుదల చేశారు. సోమవారం ఏడువేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేయడంతో ఏలూరు-శనివార పుపేట కాజ్‌వే పై 2 మీటర్ల మేర నీరు ప్రవహించగా రాకపోకల ను అధికారులు నిలిపివేశారు. జంగారెడ్డిగూడెం మండలం సరిహద్దులో ఎర్రకాల్వ ఉధ ృతి పెరిగే ప్రాంతంలో రెవెన్యూ, పోలీసులు గస్తీ కాస్తున్నారు.

**ప్రాజెక్టుల్లో స్థిరంగా జలాలు** రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు స్థిరంగా కొనసాగుతున్నాయి. నాగార్జున సాగర్‌లో గరిష' నీటి మట్టం 312.05 టీఎంసీలు కాగా మంగళవారం నాటికి 299.74 టీఎంసీలకు తగ్గింది. మొత్తంగా జలాశయాలన్నీ నిండుకుండలను తలపిస్తున్నాయి.

# ముఖ్యమంత్రిగా 30 ఏళ్లు పూర్తి చేసుకున్న చంద్రబాబు

## ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ అభినందనలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె చంద్రబాబు నాయుడును తెలుగు నేల గర్వించదగిన నాయకుడిగా, తెలుగు రాష్ట్రాల ప్రగతి కారకుడిగా అభివరి?ంచారు. దేశం స్మరించుకునే దార్శనికుడు, యువతకు భవిష్యత్తును చూపిన మార్గదర్శి, పేదల పాలిట పెన్నిధి అని ఆమె కొనియాడారు. రాష్ట్ర ప్రగతికి ఆయన అంకితభావం, దూరదృష్టి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆమె అన్నారు.ఈ 30 సంవత్సరాల కాలంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అమలు చేసిన 30 కీలక పథకాలు, కార్యక్రమాలను కమ్మరి పార్వతమ్మ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వాటిలో కొన్ని ముఖ్యమైనవి: ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, క్లీన్ అండ్ గ్రీన్ వంటి ప్రజా చైతన్య కార్యక్రమాలు. మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ బాలికా విద్యకు ప్రోత్సాహం, దీపం పథకం అమలు, తొలిసారిగా డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు.సామాజిక న్యాయం కోసం బీసీలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, కుల వృత్తులకు ఆదరణ పథకం, ఎస్సీల రక్షణకు పున్నయ్య కమిషన్ సూచనల అమలు, మైనారిటీలకు ప్రత్యేక పథకాలు, దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ. ఆధునిక సంస్కరణలు – విద్యుత్ రంగ సంస్కరణలు, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (%బ్రా%) విధానంలో నేషనల్ హైవేల నిర్మాణం, ఐటీకి ప్రాధాన్యం, హైటెక్ సిటీ నిర్మాణం, టెలికాం సంస్కరణలకు సూచనలు. విద్య, వైద్య రంగాల్లో కీలక మార్పులు – పెద్ద ఎత్తున ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల ఏర్పాటు, 1.80 లక్షల టీచర్ల నియామకం, నాలెడ్జ్ ఎకానమీకి నాంది.రైతు సంక్షేమం – ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ, రైతులకు సబ్సిడీలు, యాంత్రీకరణ, నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యత, నదుల అనుసంధానం సుపరిపాలన – విజన్ 2020, డిజిటల్ గవర్నెన్స్, రియల్ టైం గవర్నెన్స్, డిజిటల్ కరెన్సీ, స్వఛభారత్ కమిటీలకు నేతృత్వం. మౌలిక వసతులు – గ్రామగ్రామాన రోడ్ల నిర్మాణం, ఆంధ్రప్రదేశ్



రాజధానిగా అమరావతి నిర్మాణం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కమ్మరి పార్వతమ్మ ఆకాంక్షించారు.

# విద్యార్థినిల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న మహిళా టీచర్లు.

**మాటలను తూటాలుగా పేలుస్తున్న టీచర్లు.**
**ఈ మాటలు మేము వినలేం బాబో అంటున్న విద్యార్థినులు.**
**మహిళలకు మహిళలే శత్రువులు అన్నది ఇదే నిదర్శనం.**
**ఇబ్బంది పడుతున్నా విద్యార్థినిలు.**
**సమస్య తెలిసిన పట్టించుకోని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు.**



విద్యార్థినుల పట్ల దురుసుగ ప్రవర్తించిన సోషల్ టీచర్ జ్యోతిబాయ్.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వం బాలికోన్నత పాఠశాలల్లో విద్యార్థినిలకు మహిళా టీచర్లు అసభ్యకరముగా మాట్లాడుతూ ఇబ్బందుల గురి చేస్తున్నట్లు విద్యార్థినిలు వాబోతున్నారు. వివరాల్లోకి వెళితే ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల నందు టీచర్లు ఫిజికల్ సైన్స్ టీచర్ మాధవి, సోషల్ టీచర్ జ్యోతి బాయ్ విద్యార్థినుల పట్ల అసభ్యకరముగా ప్రవర్తిస్తూ, నోటికి హద్దు అదుపు లేకుండా నోరు దురుసుగా నోరు పారవేసుకుంటూ మాటలను తూటాలుగా పేలుస్తుండడంతో ఈ మాటలు వినలేం బాబో అంటూ విద్యార్థినులు వాపోతున్నారు. మహిళా టీచర్లు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న విషయం పాఠశాల ప్రధానోపాధ్యాయులుకు తెలిసిన తెలియనట్టు వ్యవహరిస్తుందని విద్యార్థినిల తల్లితండ్రులు వాపోతున్నారు. నంద్యాలలోని కొన్ని ప్రదేశాల నుండి విద్యార్థినులు పాఠశాలకు



విద్యార్థినులపట్ల దురుసుగప్రవర్తించిన ఫిజికల్ సైన్స్ టీచర్ మాధవి.

వస్తూ ఉంటారు. విద్యార్థినిలకు బస్సు సరైన సమయానికి వచ్చిన బస్సులు నిలబెట్టకుండా వెళ్లడంతో విద్యార్థినిలు స్కూలుకు రావడంలో కాస్త ఆలస్యం అయితే పైన కనపరిచిన మహిళా టీచర్లు విద్యార్థినులకు ఎవరి వెంట పోయి వచ్చారు, ఎక్కడ అడుక్కుతినికి వెళ్లి వచ్చారు, అంటూ విద్యార్థినులకు వాడ రాణి పదాలతో, నోటితో చెప్పలేని పదజలాలతో విద్యార్థినిల మనసు గాయపరిచేటట్లు టీచర్లు వ్యవహరిస్తూ ఉండడంతో విద్యార్థినిలు బాధతో వారి తల్లిదండ్రుల వద్ద టీచర్లు విద్యార్థినుల పట్ల వ్యవహరిస్తున్న విషయం చేర వేశారని విద్యార్థినిల బంధువుల, తల్లితండ్రులు వాపోయారు. పాఠశాలలో విద్యార్థినుల పట్ల నోటి దురుసుతో, అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న టీచర్లపై చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థినిల తల్లిదండ్రులు తెలిపారు. మహిళలకు మహిళలే శత్రువులు ఇదే నిదర్శనమ ? టీచర్ మాధవి భర్త విద్యా శాఖలో ఎంఈఓ గా విధులు నిర్వహిస్తున్నాడని, టీచర్ మాధవి స్కూల్లలో ఏం చేసినా, ఏం మాట్లాడినా తనకు చెల్లుబాటు అవుతుందని భర్త అండదండలతో ఇలా ప్రవర్తిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఏదేమైనా విద్యార్థినుల పట్ల దురుసుగు ప్రవర్తిస్తున్న మహిళ టీచర్లపై పాఠశాల హెచ్ఎం ఏ మేరకు చర్యలు తీసుకుంటుందో వేచి చూద్దాం ?

**సమస్య నా దృష్టికి రాలేదు విచారించి చర్యలు తీసుకుంటాం.**

**పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్రలేఖ.**



పాఠశాలలో విద్యార్థినుల పట్ల మహిళ ఉపాధ్యాయులు ఫిజికల్ సైన్స్ టీచర్ మాధవి, సోషల్ టీచర్ జ్యోతిబాయ్ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న విషయం తమ దృష్టికి రాలేదని విద్యార్థినులతో విచారించి మహిళా టీచర్లపై చర్యలు తీసుకుంటామని పాఠశాల హెచ్ఎం చిత్రలేఖ తెలిపారు. ఇటువంటి సమస్య పాఠశాలలో పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలతో పాటు విద్యార్థినుల పట్ల దురుసుగా ప్రవర్తించిన టీచర్లపై చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు.

**పాఠశాలలో సమస్యలు పునరావృతం కాకుండా విచారించి చర్యలు తీసుకుంటాం.**

**డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్.**



నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో టీచర్లు విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్రలేఖకు సమస్య తెలిపి విద్యార్థినిల పట్ల టీచర్లు దురుసుగా ప్రవర్తించిన, విద్యార్థినిలను విచారించి వివరణ ఇవ్వాలని కోరడం జరుగుతుందని అన్నారు. ఇటువంటి సమస్య మళ్ళీ పాఠశాలలో పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్ తెలిపారు.





పాఠశాల ముఖద్వారం.

# నగరంలో చేపడుతున్న సుందరీకరణ, రోడ్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ 30 వ తేదీ నాటికి పూర్తి చేయాలి





## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో చేపడుతున్న సుందరీకరణ, రోడ్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ 30 వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు... మంగళవారం నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల, విజ్ఞాన మందిర్, బంగారు పేట, మున్సిపల్ కార్యాలయం, సుంకేసుల రోడ్, తదితర ప్రాంతాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ, రోడ్డు నిర్మాణం, సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి క్యాంప్ నుండి విజ్ఞాన మందిర్ వరకు, విజ్ఞాన మందిర్ నుండి బి క్యాంప్ ఆటో స్టాండ్ వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులు, బంగారు పేట జంక్షన్ నుండి ఆర్ ఎస్ రోడ్ వరకు చేపడుతున్న కొత్త డివైడర్ నిర్మాణం, సుందరీకరణ పనులు, మదర్ థెరిసా సర్కిల్ నుండి ఘంటసాల సర్కిల్ వరకు జరుగుతున్న కొత్త డివైడర్ నిర్మాణం, సుందరీకరణ పనులు, సెయింట్ జోసెఫ్ కాలేజ్ నుంచి హిందూ స్మశాన వాటిక వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనులకు సంబంధించి నిధులు మంజూరు చేసి ఇప్పటికి 6 నెలలు పూర్తి అయిందని, ఇప్పటికీ కూడా పనులు పూర్తి చేయకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఈ పనులను సెప్టెంబర్ 30 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు... పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతగా కూడా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..2025- 26 సంవత్సరానికి సంబంధించి నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కింద నిధులు విడుదల కానున్నాయని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు...అనంతరం మునగాలపాడు సర్కిల్ వద్ద , సంతోష్ నగర్ సర్వీస్ రోడ్ వద్ద ఉన్న పాట్ హొల్ ల ను పూడ్చి, రోడ్ల మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు.. ... అనంతరం వినాయక ఘాట్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. .వినాయక నిమజనం కార్యక్రమానికి సంబంధించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కార్యాలయం ఎస్ఈ శేష సాయి, మున్సిపల్ ఇంజనీర్ లు, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమిని ఏర్పాటు చేయడంలో జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.. వేడుకల్లో భాగంగా ఎంపీ కేక్ కట్ చేసి పవన్ కి బర్తే విషెస్ తెలిపారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆనాడు వైసీపీ అరాచక పాలనను గద్దె దించడమే లక్ష్యంగా పెట్టుకున్న పవన్, వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలకుండా టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీలను కూటమిగా ఏర్పాటు చేయడానికి తీవ్రంగా కృషి చేశారన్నారు.. రాష్ట్రంలో కూటమిలో ని మూడు పార్టీల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి మెలసిగా ఉండి ఆ కుట్రలను తిప్పి కొట్టాలన్నారు... ఇక జిల్లాలోని జానేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దగ్గరికి వస్తే పరిష్కరిస్తానని ఆయన తెలిపారు...ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్, పార్టీ నాయకుడు సంధ్య విక్రమ్ కుమార్, గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు కృష? యాదవ్, మరియు టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...



## డా. వైఎస్సార్ 16వ వర్ధంతి: ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు వైఎస్సార్‌సీపీ నేతలు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో **కల్లూరు అర్బన్:** దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈరోజు, పాణ్యం నియోజక వర్గంలోని కల్లూరు అర్బన్‌లోని 30వ వార్డు, షరీన్ నగర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాటసాని రాంభూపాల్ రెడ్డి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా మరియు నియోజకవర్గ అధ్యక్షులు, పార్టీలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్సార్ ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలను, రైతులకు, పేదలకు అందించిన చేయూతను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఆయన ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల మదిలో నిలిచిపోయాయని వారు పేర్కొన్నారు.

# వైయస్సార్ సేవలు చిరస్మరణీయం.

## వైసీపీ మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి.



మహానంది, పల్లె వెలుగు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని, రైతు సేవ కేంద్రం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ...వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారనీ, తెలుగు రాష్ట్ర ప్రజలకు భరోసాగా అన్నదాతలకు అండగా సంక్షేమానికి, అభివృద్ధికి చిరునామాగా వెలుగొందిన మహానేత అన్నారు.పేదల ఆరోగ్యం కోసం 108 అంబులెన్స్, విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్, పేదలకు ఉచితరేషన్ బియ్యం, రైతులకు జలయజ్ఞం వంటి కార్యక్రమాలను ఎన్నో అమలు చేశారన్నారు. అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, గాజులపల్లె వైసిపి నేత కొండా మధుసూదన్ రెడ్డి,కందుల రఘురాం రెడ్డి, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి:

స్థానిక మండల కేంద్రంలోని మంగళవారం వైయస్సార్ పార్టీ ఆవరణంలో వైయస్సార్ చిత్రా పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ లక్కాకుల చంద్ర మాట్లాడుతూ మానవతావాది జనహృద యనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. తన చివరి శ్వాస వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరి పాలన చేసిన నాయకుడు అని అన్నారు.ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన మహా నాయకుడు అని తెలిపారు

# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో హెడ్ నర్సులతో సమీక్షా సమావేశం





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఈరోజు హెడ్ నర్సులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, నాణ్యమైన సేవలు అందించడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నర్సింగ్ సిబ్బంది విధుల్లో, రోగుల పట్ల వారి ప్రవర్తనలో కొన్ని కీలక మార్పులు రావాలని సూచించారు. రోగులకు సమయానుకూలంగా మందులు పంపిణీ చేయడం, వార్డుల శుభ్రతను పాటించడం, అలాగే అత్యవసర పరిస్థితుల్లో త్వరగా స్పందించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని హెడ్ నర్సులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారికి మెరుగైన వైద్యం అందేలా హెడ్ నర్సులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. రోగుల అవసరాలను అర్థం చేసుకొని, సానుభూతితో, శ్రద్ధతో చికిత్స అందించడం అత్యంత ముఖ్యమని సూచించారు. నర్సింగ్ సిబ్బంది వ్యవహార శైలి ప్రజలకు నిజమైన వైద్య సేవలు అందడానికి కీలకం అని అన్నారు. అంతేకాకుండా, ఆయా విభాగాల్లోని హెడ్ సిస్టర్లు ప్రొఫెసర్‌లతో కలిసి రౌండ్స్‌లో పాల్గొనాలని సూపరింటెండెంట్ ఆదేశించారు. నర్సింగ్ సిబ్బంది చేస్తున్న సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు. 0ంతంతంతంతంతఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీరాములు, ఇన్‌ఛార్జ్ సీఎస్ఆర్ఎంఓ డా. వెంకటరమణ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా. పద్మజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి బాయి మరియు ఇతర హెడ్ నర్సులు పాల్గొన్నారు.

# మధుమణి ఆసుపత్రి ఉచిత సేవలు ప్రశంసనీయం -మంత్రి ఫరూక్





## -మధుమణి ఉచిత చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల శిబిరం ప్రారంభించిన మంత్రి ఫరూక్

**నంద్యాల సెప్టెంబర్ 02 . పల్లె వెలుగు** ):నంద్యాల మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో 35 వ ఉచిత శస్త్ర చికిత్సల శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో జరిగింది. మధుమణి నర్సింగ్ హోమ్ వైద్యులు ప్రముఖ చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్, డాక్టర్ నాగమణి నిర్వహిస్తున్న ఈ శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? అధ్యక్షత వహించగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. సభ ప్రారంభానికి ముందు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ మధుమణి నర్సింగ్ హోమ్ తరపున 35 సంవత్సరాలుగా చేస్తున్న ఉచిత సేవలు, మధుమణి చారిటబుల్ సొసైటీ తరపున చేస్తున్న సాంస్క ృతిక,సామాజిక ,విద్యా, క్రీడా సేవల గురించి మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మాట్లాడుతూ వరుసగా 35 సంవత్సరాల పాటు ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించడం చిన్న విషయం కాదని, దేశంలో మరెక్కడా లేని విధంగా డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మణిదీప్ లక్షల రూపాయల వ్యయంతో ఉచిత శస్త్ర చికిత్సలు చేయడం అభినందనీయమన్నారు. వారి సేవా ద ృక్పథం ప్రశంసనీయం, స్ఫూర్తిదాయకమన్నారు.పేదలకు ఖరీదైన ఉచిత శస్త్ర చికిత్సల సేవలు మూడున్నర దశాబ్దాలుగా అందించడం ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరం అని కొనియాడారు . డాక్టర్ మధుసూదన రావు నంద్యాలలో కోట్లాది రూపాయల విలువ చేసే అత్యంత ఆధునిక పరికరాలతో నగరాలలోని కార్పొరేట్ స్థాయి వసతులతో ఆసుపత్రి ఏర్పాటుచేసి సాధారణ ప్రజానీకానికి అందుబాటులో వైద్యం అందించడం విశేషం అన్నారు.శిబిర నిర్వాహకులు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ 5 రోజులలో యాభై లక్షల విలువ చేసే వంద చెవి,ముక్కు,గొంతు శస్త్ర చికిత్సలను పూర్తి ఉచితంగా చేస్తున్నామని, 5 రోజులపాటు ఓపీ సేవలు ఉచితంగా అందించి, అవసరమైన రక్త, వినికిడి పరీక్షలు చేసి, మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . ఈ 5 రోజుల పాటు నిర్వహించే శస్త్ర చికిత్సలను తమతో పాటు వివిధ నగరాలకు చెందిన, దేశంలోనే పేరెన్నిక గన్న చెవి, ముక్కు, గొంతు నిపుణులు డాక్టర్ సంజయ్ అగర్వాల్, డాక్టర్ దుబే ,డాక్టర్ దీపక్ హల్దిపూర్ ,డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ,డాక్టర్ హర్షద్ హుస్సేన్, డాక్టర్ పలని అప్పన్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ శ్రీపతి నాయుడు పాల్గొని చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవిక ృష? మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన్ రావు అందించిన ఉచిత వైద్య సేవలకు గుర్తింపుగా గత సంవత్సరం భారతీయ వైద్య సంఘం జాతీయస్థాయి జీవితకాల సాఫల్య పురస్కారం హైదరాబాద్ లో జరిగిన జాతీయ సదస్సులో అందించి ఘనంగా సత్కరించారన్నారు. డాక్టర్ మధుసూదన రావు వైద్య సేవలు వైద్య రంగానికి గర్వకారణం అన్నారు. మంత్రి ఫరూక్ చేతుల మీదుగా ఐదు మందికి వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగమణి, డాక్టర్ మణిదీప్, డాక్టర్ మధుప్రీతి,అనస్తీసియా వైద్య నిపుణురాలు డాక్టర్ మాధవి,మధుమణి నర్సింగ్ హోమ్ ఈ ఎన్ టి వైద్యులు డాక్టర్ రోహిత్, డాక్టర్ సురేఖ,మధుమణి కుటుంబ సభ్యులు ప్రణీత్, సింధు, చిత్తలూరు శేష ఫణి,చిత్తలూరి రామచంద్రయ్య,చిత్తలూరి రాంప్రసాద్, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్,ఉచిత శస్త్ర చికిత్స శిబిరంలో ఆపరేషన్ చేయించుకోబోయే ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. మధుమణి ఆసుపత్రి తరపున మంత్రి ఫరూక్ ను ఘనంగా సత్కరించారు. మంత్రి ఫరూక్ శస్త్ర చికిత్సల శిబిరంలో అనస్తీసియా అందించే డాక్టర్ రవి క ృష?,డాక్టర్ మాధవి లను సత్కరించి అభినందించారు.






# డా. వైఎస్సార్ వర్ధంతి: అన్నదానం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నేతలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు అర్బన్: దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కల్లూరు మండలం, పెద్దటేకూరు గ్రామంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వైఎస్సార్‌సీపీ మాజీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాటసాని రాంభూపాల్ రెడ్డి, వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం అందుతుందంటే అది వైఎస్సార్ పుణ్యమేనని అన్నారు. అలాగే, రైతుల పంట పొలాలకు నీరు అందుతుందంటే అది వైఎస్సార్ ఘనతేనని ఆయన కొనియాడారు. పెద్దటేకూరు గ్రామంలో అందరితో కలిసి వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు పెద్ద ఎత్తున జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, పుసులూరు రామక ృష?రెడ్డి, కొంగనపాడు కేశవరెడ్డి, పర్ల అశోక్ రెడ్డి, సల్కాపురం మద్దిలేటి, చిన్న మద్దిలేటి, చెట్ల మల్లాపురం భూపాల్ రెడ్డి, పులిందకొండ రమణ, నాగేష్, మార్కాపురం మద్దిలేటి, గ్రామ నాయకులు రైస్‌మిల్ బందే నవాజ్, చంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, కాంతారెడ్డి, ఎద్దుల మహేశ్వరరెడ్డి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వార్డులో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఈరోజు ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ప్రత్యక్షంగా ఆరా తీశారు. రోగులు మరియు వారి బంధువులతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలు సేకరించారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది రోగుల పట్ల మరింత శ్రద్ధ, మర్యాదపూర్వక వైఖరితో వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ విభాగంలో రోగులకు తక్షణ సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా చూసుకోవాలని ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ వైద్యులు మరియు క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్లకు ఆయన ఆదేశించారు. ఈ తనిఖీలో ఎమర్జెన్సీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శారద, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. రోగులకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడంపై ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక ద ృష్టి సారించినట్లు ఈ సందర్భంగా డా.వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఆదోనిలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 2** ఆదోని పట్టణంలో మంగళవారం వైయస్సార్ వర్ధంతి వేడుకలు సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది వైసీపీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఇంటి నుంచి భీమాస్ కూడలి మీదుగా గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర ఉన్న వైయస్సార్ విగ్రహం వరకు పాదయాత్ర వెళ్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పూలమాల వేశాడు ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలుగు రాష్ట్ర ప్రజలకు భరోసాగా అన్నదాతలు అండగా సంక్షేమానికి అభివ ృద్ధికి చిరునామాగా మహనేత పేరు తెచ్చుకున్నాడు అలాగే పేదల ఆరోగ్యం కోసం 108 అంబులెన్స్ , విద్యార్థులకు ఫీజుల కోసం ఫీజు రిమెంబర్స్ మెంట్, పేదలకు ఉచిత బియ్యం, రైతుకు జలయజ్ఞం వంటి కార్యక్రమాలు ఎన్నో అమలు చేశారన్నారు అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెలో నిలిచిపోయా నిలిచిపోయారన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు దేవా, చంద్రకాంత్ రెడ్డి, జీవన్ సింగ్, మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి మరియు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు



# ఘనంగా పోషకాహార వారోత్సవాలు







## విద్యార్థినులకు పోషకాహారంపై అవగాహన

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జాతీయ పోషకాహార వారోత్సవాలను పురస్కరించుకుని, కర్నూలు మెడికల్ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో పెద్దపాడులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం పోషకాహార వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెడ్ మాస్టర్ హరిత అధ్యక్షత వహించగా, కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ అరుణ మాట్లాడుతూ, కౌమార దశలో ఉన్న బాలికలకు పోషకాహారం తీసుకోవడం ఎంత అవసరమో వివరించారు. ఐరన్ లోపం రాకుండా చూసుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో పోషకాహారాన్ని అందిస్తుందని, రక్తహీనత నివారణకు ఐరన్ మాత్రలు, డి-వార్మింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోందని తెలిపారు. మెడికల్ విద్యార్థులు (ఇంటర్న్స్) పోషకాహార లోపాలు, తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, మరియు సరైన పద్ధతిలో చేతులు శుభ్రం చేసుకునే (హ్యాండ్ వాష్ టెక్నిక్) విధానం గురించి పోస్టర్ల ద్వారా వివరించారు. అలాగే, మహిళా మెడికల్ విద్యార్థులు కౌమార బాలికలకు ఎళీలీతుస్రావ పరిశుభ్రత (మెన్స్ట్రువల్ హైజీన్) గురించి అవగాహన కల్పించారు.

అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రవీణ, డాక్టర్ వెంకటేశ్వర్లు, లెక్చరర్ సురేష్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్లు సాయిరాం, మాధవరాజు, సుభాషిణి, పీజీలు, హౌస్ సర్జన్లు తదితరులు పాల్గొన్నారు.

# అపహాస్యం పాలైన అధికారుల విచారణ

**బండిఆత్మకూరు సెప్టెంబర్ 2:** ఎంతో పక్కద్బదీగా దివ్యాంగుల పెన్షన్ల మంజూరు విషయంలో అధికారులు విచారణ జరిపారు. ఈ ప్రాంతపు అధికారులను పక్కనపెట్టి ఇతర జిల్లాల నుండి వైద్య బ ృందాలను రప్పించి సంబంధిత అధికారుల సమక్షంలో కూడా విచారణ జరిపారు. బండి ఆత్మకూరు మండలంలో దాదాపు 6400కు పైగా వ ృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వితంతువులు ఇలా వివిధ రకాలుగా పెన్షన్ల ను పొందుతూ ఉన్నారు. గత ప్రభుత్వంలో చాలామంది అక్రమంగా దొంగ సర్టిఫికెట్ లు స ృష్టించుకుని పెన్షన్లను పొందుతూ ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమంగా పెన్షన్లు పొందుతున్న వారిని విచారించాలని నిర?యించింది. నాలుగు నెలల క్రితం అనంతపురం జిల్లాకు చెందిన వైద్య సిబ్బందిని బండి ఆత్మకూరు మండలానికి రప్పించారు. ఈ మేరకు వైద్య బ ృందం విచారణ జరిపి నివేదికను జిల్లా అధికారులకు సమర్పించడం జరిగింది. ఈ మేరకు బండి ఆత్మకూరు మండలంలో 181 మంది అక్రమంగా పెన్షన్లను పొందుతున్నట్టు గుర్తించారు. ఇలాంటి వారందరినీ తొలగించినట్లుగా 20 రోజుల క్రితమే సంబంధిత సచివాలయాలకు సమాచారం అందించారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా మంచి పని చేసిందని అక్రమంగా పెన్షన్లు పొందుతున్న వారిని తొలగించడంలో ప్రభుత్వం సరైన నిర?యం తీసుకుందని పలువురు అర్పిస్తున్నారు. ఈ తొలగింపు విషయంలో అర్హులైన వారు కూడా పెన్షన్ల మంజూరు అర్హత కోల్పోయారని ఆరోపణలు వినవచ్చాయి. ఏం జరిగింది ఏమో కానీ తొలగించిన 181 పెన్షన్ దారులకు అందరికీ సెప్టెంబర్ నెలలో యధావిధిగా పెన్షన్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ నిర?యాన్ని మాత్రం పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అనర్హులను తొలగించి తిరిగి మరల వారికి పెన్షన్ ఇవ్వటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దొంగతనం చేసినట్లు నేరం రుజువైనప్పటికీ నిర్దోషి అంటూ విడుదల చేసినట్లుగా తిరిగి పెన్షన్ పంపిణీ చేయడం విడ్డూరంగా వింతగానో ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు,సుందర్, రామడుగు రాంబాబు,ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఘనముగా 54వ జన్మదిన వడుకలు.





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో నంద్యాల జనసేన పార్టీ నాయకులు రాచమడుగు చందు, సుందర్,రామడుగు రాంబాబు ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మార్క్ ఫేడ్ డైరెక్టర్ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్, మనీష్, జనసే నాపార్టీ సోషియల్ మీడియా ఇంచార్జీ షేక్ జమాల్, మహబూబ్ బాషా పాల్గొన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర మార్క్ ఫేడ్ డైరెక్టర్ తాతి రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ 54 వ జన్మదిన సందరరేగా నంద్యాల జనసేన యువ నాయకులు చందు,సుందర్ వారు బ్లడ్ క్యాంప్ నిర్వహిస్తున్న సందరరేగా వారిని అభినందించారు. అదేవిధంగా రానున్న కాలంలో చందు,సుందర్ల ఆధ్వర్యంలో ఇంకా ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించాలని జనసేన పార్టీ నాయకులు చందు,సుందర్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 54 వ జన్మదినం పురస్కరించుకొని ఈరోజు నంద్యాల జనసేన పార్టీ నాయకులు రాచమడుగు చందు సుందర్ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం చాలా మంచి కార్యక్రమం అని, ఇవే కాకుండా నంద్యాల పట్టణంలో ఎవరికి ఎలాంటి సహాయ సహకారాలు అవసరమున్న జనసేన పార్టీ నాయకులు చందు,సుందరు లు వాళ్ళందరిని కూడా ఆదుకునే విధానం చాలా అభినందించేదిగా విషయమని భవిష్యత్తులో కూడా తెలుగుదేశం పార్టీ,బిజెపి,జనసేన పార్టీ ఈ మూడు పార్టీలు కలిసి ప్రజలకు మంచి సేవా కార్యక్రమాలు చేసుకుంటు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని సూచించారు . అదేవిధంగా జనసేన పార్టీ నాయకులు రాముడుగు చందు, సుందర్ లకు తాను అనువిధాలుగా ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తు వారికి తోడుగా ఉంటానని వారు తెలిపారు.ఈ సందరరేగా జనసేన పార్టీ నాయకులు రాచమడుగు చందు,సుందర్ మాట్లాడుతూ ఈరోజు జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను అన్నయ్యగా సంబోధిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తమ అభిమాన నాయకుడు పవన్ కళ్యాణ్ తమ హాయ్ సును కూడా పోసుకొని నిండు నూరేళ్ల ఇలాంటి పుట్టినరోజు లు చేసుకోవాలని ఇంకా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మంచి సేవ కార్యక్రమాలు చేయాలని వారు తెలిపారు .ఈ బ్లడ్ క్యాంపు నిర్వహించడానికి ప్రధాన కారణం తల సేమియాతో బాధపడుతున్న చిన్నారులను ఆదుకోవాలని, అదేవిధంగా గరిణీ స్త్రీలకు రక్త కొరత లేకుండా వారిని కూడా ఆదుకునే ముఖ్య ఉద్దేశమని తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మార్క్ ఫేడ్ డైరెక్టర్ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్, మనీష్,జనసేనా పార్టీ సోషియల్ మీడియా ఇంచార్జీ జమాల్, మహబూబ్ బాషా కు కృతజ్ఞతలు , దన్యవాదాలు తేలిపారు.ఈ కార్యక్రమంలో సిరివెన్నెల మండల అధ్యక్షులు పసుపుల నరేంద్ర,సంజీవ రాయుడు,మెగా ఫ్యామిలీ సీనియర్ వీరాభిమాని సురేష్,శివ శంకర్, చిన్న,సర్దార్ రవి,ఖాజా,విషు? తదితరులు పాల్గొన్నారు.

# విరపాపురంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 2** ఆదోని నియోజకవర్గం లోని విరుపాపురం గ్రామంలో 16వ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గ్రామ సర్పంచ్ ప్రహల్లాదయాదవ్ మాజీ జెడ్పిటిసి ఆనంద్ పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందరరేగా గ్రామ సర్పంచ్ ప్రహ్లేద్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరుకాలంగా చెరగని ముద్ర వేసుకున్న మహనేత రాజశేఖర్ రెడ్డి అని ఆయన లేని లోటు ఎప్పటికి తీర్చలేదని భౌతికంగా ఆ మహానేత మన మధ్య న లేకపోయినా ప్రజల గుండెల్లో చిరుకాలం బ్రతికే ఉన్నాడని కొన్ని పథకాలు సంక్షేమ పథకాలు చూస్తే ఆ మహా నేత ఏ గుర్తుకొస్తాడన్నారు మన మధ్య నుండి దూరమై 16 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఎక్కడ కూడా ప్రజల్లో ఆయన ముద్ర చేరగలేదన్నారు ఇప్పటికీ ఆ మహానేత ఇల్లులో ఫోటోలు పెట్టుకొని పూజిస్తున్నారన్నారు అప్పట్లో ఆ మహానేత లేదని ఎంతోమంది అభిమానుల గుండెలు పలగాయన్నారు మహానేత ఆశలను లక్ష సాధనంగా నడుస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రస్తుత రాష్ట్ర ప్రజల తరఫున నిలబడి ప్రభుత్వ వైపల్లెలను ఎండ కడుతూ ప్రజలకు మరింత చిరవయ్య విధంగా కృషి చేస్తార అన్నారు 2029 ఎన్నికల్లో కచ్చితంగా కాబోయే ముఖ్యమంత్రి అవుతాడని ప్రహ్లేద్ యాదవ్ చెప్పాడు ఈ కార్యక్రమంలో వైకుంఠవాసులు, నాగేంద్రయ్య,, రంగన్న, తిమ్మప్ప, శేఖన్న, నగేష్, ఆటో ఆనంద్, రాజు, గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంతర్జాతీయ అనుభవం విద్యార్థుల వృత్తి అభివృద్ధికి కీలకమైనవి




**నంద్యాల . సెప్టెంబర్ 02 . (పల్లె వెలుగు ):**శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజ్, ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం మార్గదర్శకత్వంలో ప్రతిషా'త్మకంగా సదస్సు స్టడీ అబ్రాడ్ ను నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలపై అవగాహన కల్పించడం మరియు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత చదువుల కోసం మార్గదర్శకత్వం ఇవ్వడం ప్రధాన లక్ష్యం.శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఈ సదస్సు ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును మరింత మెరుగుపరుచుకోవడానికి, విదేశీ విద్యను సాధనంగా చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను తెలుసుకుని, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోండి.డేవిడ్ కుమార్, కెరీర్ డెవలప్మెంట్ సెల్ డీన్, నాందీ ఫౌండేషన్ సహకారానికి క ృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలా అన్నారు: "పరిశోధన, నైపుణ్యం మరియు అంతర్జాతీయ అనుభవం విద్యార్థుల వ ృత్తి అభివ ృద్ధికి కీలకమైయినవి. ఈ సెమినార్ ద్వారా వారు కొత్త సంస్క ృతులు, విద్యావిధానాలను తెలుసుకుని, తమ ద ృష్టికోణాన్ని విస్తరించుకోవచ్చు."సంపత్తి వ్యక్తి శ్రీ రాజీవ్ కాకర్ల (ప్రధాని %--% ఆపరేషన్స్ మరియు బిజినెస్ డెవలప్మెంట్, గ్లోబల్ డిగ్రీజ్) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విదేశీ విద్య అనేది ప్రపంచ స్థాయి అవకాశాలకు తలుపులు తెరిచే ఒక ద్వారం. విద్యార్థులు తమ కలలను ఎత్తుగా ఉంచుకుని, ఈ వేదికను ఉపయోగించి అంతర్జాతీయ వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉండాలి.ఈ కార్యక్రమంలో విద్యార్థులు విస్త ృతంగా పాల్గొని, విదేశీ చదువుల కోసం ఉపయోగపడే విలువైన సమాచారం పొందారు.

# హాలహర్వి లో వైయస్సార్ వర్ధంతి





**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 2** నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో వైయస్ఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన మండల పార్టీ శ్రేణులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల అధ్యక్షులు జే.శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రజాహృదయ సమ్రాట్ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా ఆచరించారు. 2009లో హఠాత్తుగా జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించినా, ఆయన జ్ఞాపకాలు, సేవా భావం ఈ రోజూ కోట్లాది ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్నాయి. ఈ సందరరేగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జే.శివారెడ్డి గౌడ్,రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి,రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి,మండల సీనియర్ నాయకులు కె.ఆర్.రామకోటేశ్వర్ రెడ్డి మరియు పార్టీ మండల కమిటీ సభ్యులు,అనుబంధ విభాగాల రాష్ట్ర,జిల్లా, నియోజక వర్గ,మండల,గ్రామ కమిటీ సభ్యులు,జెట్పిటీసీ,ఎంపీటీసీలు, సర్మంచులు,వార్డు మెంబర్లు,ఉప సర్పంచులు,మండల నాయకులు, కార్యకర్తలు అందరు కలసి వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంక్షేమం, అభివ ృద్ధికి వైయస్ఆర్ నాంది ప్రజల పేదరిక నిర్మూలన కోసం వైయస్ఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగుని నింపాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు వంటి పథకాలతో పేదలకు ఆధారంగా నిలిచారు. రాష్ట్రంలో సాగునీటి విస్తీర?ం పెంచడానికి చేపట్టిన "జలయజ్ఞం" ప్రాజెక్టులు, పోలవరం, హంద్రీ-నీవా, గలేరు-నగరి వంటి పథకాల రూపకల్పన ఆయన దూరద ృష్టికి నిదర్శనం. వైయస్ఆర్ చూపిన దారిలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన ప్రభుత్వ హయాములో పాలన ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా 'అమ్మఒడి', 'రైతు భరోసా', 'నాడు-నేడు' వంటి పథకాలు వైయస్ ఆర్ ఆలోచనలకు కొనసాగింపని వారు తెలిపారు. వైయస్ఆర్ మరణవార్త తెలిసి అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కన్నీటిపర్యంతమయ్యారని, ఆయనకు ఊరు ఊరునా విగ్రహాలు ప్రతిషి'ంచబడటం ఆయనపై ప్రజల ప్రేమకు నిదర్శనమని పార్టీ నాయకులు అన్నారు. ఆయనను దేవుడిగా కొలుస్తున్న ప్రజల ఆశీర్వాదంతో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది అని పేర్కొన్నారు.

# "బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ"



## టీడీపీ కూటమి మోసాలపై ఇంటింటికి రికాల్ టీడీపీ మ్యానిఫెస్టో" వైసీపీ నిరసన కార్యక్రమం

**నందవరం, పల్లె వెలుగు సెప్టెంబర్ 02** రాష్ట్ర ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తూ అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో నిరాశ మరియు ఆగ్రహం నెలకొంది. ఈ నేపథ్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అవగాహన కల్పించడానికి "ఇంటింటికి రికాల్ టీడీపీ మ్యానిఫెస్టో" అనే ప్రత్యేక నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, నందవరం మండలంలోని హాలహర్వి, ధర్మపురం, గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు జే. శివారెడ్డి అధ్యక్షతన పార్టీ సీనియర్ నాయకులు కె. ఆర్. రామాకోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. టీడీపీ కూటమి పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన 140 పైగా హామీలు, సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలు కాలేదని వైసీపీ నాయకులు ప్రజలకు వివరించారు. రైతుల అప్పు మాఫీ, నిరుద్యోగ భ ృతి, విద్యార్థుల కోసం సరైన సదుపాయాలు వంటి అనేక హామీలు మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. అభివ ృద్ధి పేరుతో కేవలం ప్రకటనల పాలన కొనసాగిందని, పేదలు, రైతులు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని వారు స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు జే. శివారెడ్డి , రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి , రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి ఈ సందరరేగా మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోని గత వైసీపీ ప్రభుత్వాన్ని ఉదాహరణగా చూపించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ ప్రభుత్వం "నవరత్నాలు" అనే సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాలను మెరుగుపరిచిందని వివరించారు. అమ్మ ఒడి, ఆసరా, రైతుభరోసా, పెన్షన్ కానుకలు, విద్యా దీవెన,వాలంటీర్ వ్యవస్థ,నిరుపేదలకు ఇళ్ల పట్టలు మంజూరు చేసి పక్కా గ ృహాలను మంజూరు, అర్హత ఉంటే చాలు ప్రభుత్వ పథకాలు కోట్లాది ప్రజలకు నేరుగా ఆర్థిక సహాయం అందించబడింది. గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పారదర్శక పాలనను తీసుకువచ్చారు. ఆరోగ్యరంగంలో ఆరోగ్యశ్రీ, కుటుంబ వైద్యుడు వంటి పథకాలతో వైద్యం అందరికీ చేరువైంది.టీడీపీ కూటమి పాలన మరియు వైసీపీ పాలన మధ్య తేడా చాలా స్పష్టమని వైసీపీ నాయకులు ప్రజలకు వివరించారు. టీడీపీ కూటమి పాలనలో మోసపూరిత వాగ్దానాలు మాత్రమే ఉండగా, వైసీపీ పాలనలో హామీలను నిజాయితీగా అమలు చేశారని వారు తెలిపారు. పేదల కోసం పని చేసే ప్రభుత్వం వైసీపీదేనని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మళ్లీ వైసీపీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో వికలాంగులకు వారి అర్హత ఆధారంగా ప్రభుత్వ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి వికలాంగులకు ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసింది.వాటి ఆధారంగా వారికి పింఛన్లు మంజూరు చేసింది.కాని ఇప్పటి టీడీపీ కూటమి ప్రభుత్వం వికాలాంగులకు పింఛన్లు రద్దు చేసి గత ధ్రువీకరణ పత్రాలు నకిలీ పత్రాలు అని మరల వైద్య పరక్షలు నిర్వహించి ఇప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొందాలని అప్పటి వరకు పింఛన్లు నిలుపుదల చేస్తున్నట్లు ప్రభుత్వం నోటీసులు జారిచేయడం జరిగింది ఇలా వికలాంగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అప్పటి అర్హత ఇప్పుడు లేక పోవడం ఏంటో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేస్తుందో ఎలా నమ్మించి ఇప్పుడు నట్టేట ముంచుతున్నారు అని ప్రజలు గ్రహించి మంచి చేసిన వైసీపీ వైయస్ జగన్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకోరావాలని ప్రజలు కూటమి టీడీపీకి గట్టి బుద్ధి చెప్పాలని తెలియజేశారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజకీయ వాతావరణంలో, ప్రతి పల్లెలో వైయస్ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీకి సానుభూతి చూపే ప్రజలపై వేర్వేరు దాడులు, అక్రమ కేసులు, రేడ్ బుక్ ఆధారిత ఫిర్యాదులు పెట్టి దారుణంగా నొక్కిఉండడం జరుగుతోందని వీటిని ప్రతికూలంగా ఉపయోగించి, తమ రాజకీయ వ్యతిరేకులను చూపుతూ, టీడీపీ కార్యకర్తలకు ఏ విధమైన కేసులు లేకుండా, పూర్తి రక్షణ మరియు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందని, ఈ పరిస్థితి ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగ వ్యతిరేకంగా చేస్తున్న దాడిగా ఉంది అని మండిపడ్డారు. వైసీపీ నేతలు, "ప్రజల సమస్యలపై ద ృష్టి పెట్టాల్సిన పోలీసులు, పార్టీ వ్యతిరేక కార్యకర్తలపై చర్యలు చేపడుతూ, ప్రజా సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇదే రాజకీయ ఒత్తిడి స ృష్టించే మార్గం" అని పేర్కొన్నారు. ఈ వ్యవహారం వల్ల ప్రజల్లో భయ పరిస్థితి, రాజకీయ అసమానత, మరియు ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టమవుతోంది అని తెలిపారు. ప్రతి పల్లె, పట్టణంలో ప్రజలు, కార్యకర్తలు ఈ అక్రమ దాడులపై తీవ్రమైన అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలతో సహానుభూతి వ్యక్తం చేసే ప్రజలు, తమ హక్కుల రక్షణ కోసం అధికారులను ఎదుర్కోవలసి వస్తుందని, అలాగే తదుపరి ఎన్నికల్లో కచ్చితమైన మెసేజ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం వసతి భత్యం, ల్యాప్‌టాప్‌లు, విద్యా దీవెన, బడి కిట్లు వంటి పథకాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేకమైన ప్రభుత్వ పాఠశాలలు విద్యా పరంగా ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా మారాయి. ప్రతి గ్రామానికి ఆరోగ్యశ్రీ, ఆరోగ్య సచివాలయాలు, మొబైల్ వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా వైద్య సేవలు ప్రతి పేద కుటుంబానికి చేరువ అయ్యాయి. ఈ కార్యక్రమంలో హాలహర్వి గ్రామ పంచాయితీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పోలీసు సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన, అనారోగ్యం, ప్రమాదంలో మరణించిన పోలీసు కుటుంబాలతో "పోలీసు వెలోరే డే" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా 6 మంది హెూంగార్డు కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ చెక్కులు అందుకున్నవారిలో ఎం. హీరూ, ఎ. సతీష్, డి. మునిస్వామి, ఎస్. మాలిక్ అహమ్మద్, ఎస్. ఖాజా పీర్ మరియు రేబకమ్మ కుటుంబాలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ బెనిఫిట్స్, జీపీఎఫ్, లీవ్ నగదు, జీఐఎస్, పెండింగ్ బిల్స్, ఏపీజీఎల్ఐ, బీమా, భద్రత, పెన్షన్ వంటి లబ్ధి చేకూరని బాధిత కుటుంబాలు తమ సమస్యలను అడిషనల్ ఎస్పీ ద ృష్టికి తీసుకెళ్లారు. వారికి రావలసిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. పెండింగ్ గల కారణాలను డీపీఓ సిబ్బందిని అడిగి తెలుసుకుని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డీఎస్పీలు భాస్కర్ రావు, ప్రసాద్, ఏఓ విజయలక్ష్మీ, ఆర్ఐలు జావేద్, నారాయణ, డీపీఓ సిబ్బంది, పోలీసు సంఘం అధ్యక్షులు శ్రీ నాగరాజు, ఏపీ హెూంగార్డు వెలోరే అసోసియేషన్ కర్నూలు జిల్లా ప్రెసిడెంట్ సాయిక ృష?, వైస్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు, మరియు బాధిత పోలీసు, హెూంగార్డు కుటుంబాల వారు పాల్గొన్నారు.

# నగరపాలక వినాయక మండపం వద్ద అన్నదానం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద కర్నూలు నగరపాలక సంస్థ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ హాజరై, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ శేషసాయి, సూపరింటెండెంట్లు రామక్రిష?, స్వర?లత, తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా గా సాధించేంతవరకు పోరాడుదాం






### ఆదోని జిల్లా ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్.
### మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు నాయకులు.

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 2** ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్ సారథ్యంలో ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండుతో వివిధ పార్టీల సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల,ప్రజాసంఘాల నాయకులు ఆదోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి తర్వాత ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి బాగా వెనుకబడిన ఆదోని ప్రాంతాన్ని ఆదోని జిల్లాగా ఏర్పాటుచేయాలని వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు వందలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం హర్షణీయం.ఇది కేవలం ఆరంభం మాత్రమే.ఖచ్చితంగా రాబోయే రోజుల్లో ఆదోని జిల్లా కోసము మరింత తీవ్ర ఉద్యమం చేయబోతున్నాము.ఇప్పటికే అన్ని సంఘాలను సంప్రదించాము. రాబోయే రోజుల్లో ఆదోని జిల్లా ఉద్యమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్తామని మనవి చేసుకుంటున్నాము.అన్ని రంగాలలో తీవ్రంగా నష్టపోయిన ఆదోని ప్రాంతాన్ని అభివ ృద్ధి చేయాలంటే ఆదోని జిల్లా ఏర్పాటు మాత్రమే శరణ్యం కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఈ ఉద్యమం మరింత తీవ్రంగా రూపు దాల్చి ఆదోని జిల్లా సాధించేవరకు పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ ఎ.నూర్ అహ్మద్ ,ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షురాలు ఉషారాణి, సిపిఐ నాయకులు అజయ్ బాబు, వీరేష్ , ఎమ్మార్పీఎస్ నాయకులు హనుమంతు,గిడ్డయ్య,బాలస్వామిజగన్ కాంగ్రెస్ నాయకులు నూర్ మొహమ్మద్ పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు సుజ్ఞానమ్మ సి.పి.యు.ఎస్.ఐ నాయకులు కోదండ,బీసీ నాయకులు దస్తగిరి నాయుడు, యస్ డి పి ఐ సద్దాం, యం హెచ్ పిఎస్ నరేంద్ర యాదవ్, సద్దాం, హాఫీజ్, యన్ టి యఫ్ మోపిరి సూర్య విద్యార్థి సంఘాల తరపున డిఎస్ఎఫ్ నాయకులు ఉదయ్ పిడిఎస్ఓ నాయకులు తిరుమల, ఆర్.పి.ఎస్.ఎఫ్. నాయకులు బాలు,బిఎస్ పి శాంతకుమార్, సిపిఐ యంయల్ మల్లికార్జున,ప్రగతిశీల ప్రజాస్వామ్య మహిళా సంఘం శ్రీమతి మణి,కర్నూలు ఫ్యాప్టో అధ్యక్షులు భాస్కర్, ఆర్ యు.పిపి నాయకులు ప్రేమ్ కుమార్, ఎసియుసిఎ ఆనందరాజు, శ్రీధర్, లబ్బైక్ యూత్ మన్సూర్,ఖాదర్ సమాజ సేవకులు ఆదినారాయణ రెడ్డి, దాదా, హెచ్ఆర్ సి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు, వివిధ శాఖల యన్జీఓస్, ఉద్యోగులు వివిధసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువులు అమ్మకాలు పై రికవరీ చేసిన ఏవో శివశంకర్





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2** ఎమ్మిగనూరు టౌన్ లో ఉన్న సాయిరాం సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపు నందు మండల వ్యవసాయ అధికారి శివశంకర్ ఎమ్మిగనూరు అర్బన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి సంయుక్తంగా ఇన్స్పెక్షన్ చేయగా సాయిరాం సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ తనిఖీల్లో భాగంగా దాదాపుగా "%ూ%" ఫామ్ ఇంక్లూడ్ చేయకుండా విక్రయాలు జరుగుతున్నట్టు తేల్చడమైనది, దీనిలో భాగంగా దాదాపుగా 13.129 మెట్రిక్ టన్నుల ఎరువులు అమ్మకాల నిలుపుదల చేయడమైనది ,దీని విలువ రూపాయలు రూపాయలు 683303/- రికవరీ చేశారు

## మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించిన మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను మరియు శిక్షణ ఇచ్చిన ప్రతిభ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఉషారాణి ని, గౌరవ సలహాదారుడు రామ శేఖర్ ను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వాలలో 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుతొమ్మిది సార్లు డీఎస్సీ నిర్వహించి యువతకు ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చారని, ఈసారి కూడా కూటమి ప్రభుత్వంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 కుటుంబాలకు వెలుగును ప్రసాదించారని మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నిరుద్యోగుల ప్రభుత్వ ఉద్యోగం కలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని రాష్ట్ర భవిష్యత్,యువత ఉజ్వల భవితకు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం అన్నారు. ఐటీ, ఏఐ, క్వాంటం వ్యాలీ ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వంవిస్త ృత క ృషి చేస్తోందన్నారు. ప్రతిభ అకాడమి డైరెక్టర్ ఉషారాణి మాట్లాడుతూ ఎస్ఎ మ్యాథ్స్ లో ఇంద్రాణి జిల్లా మొదటి ర్యాంక్ మరియు రాష్ట్ర స్థాయి లో 5వ ర్యాంక్ ను, ఎస్ఎ సోషయల్ లో విద్యార్థి శ్రీనివాసులు జిల్లా మొదటి ర్యాంక్ మరియుఎస్.జి.టి లో విద్యార్థి రషీదా 50వ ర్యాంక్, యం.నాగజ్యోతి ఉద్యోగాలు సాధించారన్నారు. తమ అకాడమిలో శిక్షణ ఇచ్చే ఫ్యాకల్టీలు అందరు కూడా సుదూర ప్రాంతాల నుండి పిలిపించి క్లాసులు నిర్వహించడం, నిషా?తులైన ఉపాధ్యాయుల చేత ప్రశ్నాపత్రాలు వ్రాయించడం డైలీ టెస్టులు, గ్రాండ్ టెస్ట్ లు రెగ్యులర్ గా పెట్టడం, వెనుక బడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం తో ఎస్.జి.టి లో 31 టీచర్ ఉద్యోగాలు,ఎస్ఎ మ్యాథ్స్ లో 3 ఉద్యోగాలు, ఎస్ఎ సోషయల్ లో 3 ఉద్యోగాలు మొత్తంగా తమ ప్రతిభ అకాడమీ లో 37 ఉద్యోగాలు సాధించామన్నారు.

# కలెక్టర్ చొరవతో వంతెన మరమ్మత్తులకు మోక్షం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2 :** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చొరవతో బండి ఆత్మకూరు లోని కుందునదిపై ప్రధానంగా ఉన్న వంతెన మరమ్మతులకు మోక్షం లభించనున్నది. 1967 వ సంవత్సరంలో బండి ఆత్మకూరులోని కుందూ నదిపై ఈ వంతెనను నిర్మించడం జరిగింది. కాలక్రమేనా కుందూ నదిలో పూడిక ఎక్కువ కావడంతో వర్షాకాలంలో కురిసే వర్షాల కారణంగా వర్షపు నీళ్లు వంతెన పై ఎక్కి ప్రవహించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. వంతెనపై ఇరు ప్రక్కల రక్షణ గోడలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. కొద్దికాలం క్రితమే ఇరువురు వ్యక్తుల ప్రమాదవశాత్తు ఈ వంతెన పై నుండి పడి మ ృత్యువాతకు గురవడం జరిగింది. దీనికి తోడు రాత్రిపూట కూడా విద్యుత్ దీపాలు లేకపోవడంతో గతంలో ప్రమాదాలు అనేకం జరిగాయి. వంతెన వద్ద పలుమార్లు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ గ్రామ స్థాయి నాయకులు కానీ మండల స్థాయి నాయకులు ఎవరు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు. ఎన్నికల సమయానికి వచ్చేసరికి ఆ పార్టీ ఈ పార్టీ అనే భేదం లేకుండా జేబులు నింపుకునే రాజకీయ నాయకులకు ఈ వంతెన దుస్థితి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ వంతెన వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్న సంఘటనలపై పలుమార్లు అన్ని పత్రికలలోనూ కథనాలు ప్రచురించడం జరిగింది. కొందరు వ్యక్తులు వంతెన పై రక్షణ కూడా నిర్మించాలని సమాచారం హక్కు చట్టం కింద నోటీసులు ఇచ్చినప్పటికీ, వంతెన మా పరిధిలోకి రాదంటూ ఇరిగేషన్ అధికారులు, కాదు మా పరిధిలో లేదంటే పంచాయతీరాజ్ శాఖకు చెందిన అధికారులు తప్పుకోవడం జరిగింది. చివరకు ఈ వంతెన దుస్థితి కలెక్టర్ ద ృష్టిలో పడడం జరిగింది. రెండు రోజుల క్రితమే కలెక్టర్ రాజకుమారి గనియా జిల్లా స్థాయి అధికారులు అందరిని తన చాంబర్ కు రప్పించుకొని వంతెన మరమ్మత్తుల విషయంపై చర్చించడం జరిగింది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద వంతెన యిరుపక్కల రక్షణ కూడా నిర్మించాలని చర్చ జరిగినప్పటికీ ఉపాధి హామీ పథకంలో నిధులు లేని కారణంగా మరమ్మత్తులు సాధ్యం కావని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ తన గ్రాంట్ కింద ప్రత్యేకంగా నిధులు ఇస్తానని వెంటనే మరమ్మతులు ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖకు చెందిన అధికారులు రెండు రోజుల క్రితం క్రితం బండి ఆత్మకూరులోని వంతెనని పరిశీలించి అంచనాలు తయారు చేశారు. మంగళవారం ఆ శాఖకు చెందిన వంతెన మరమ్మతులకు సంబంధించిన మెటీరియల్ ను కొనుగోలు చేసే పనిలో పడ్డారు. బుధవారం నాటి నుండి వంతెనపై రక్షణ గోడలకు సంబంధించిన పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ విషయంలో చొరవ తీసుకొని వంతెనపై రక్షణ పనులకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ ను పలువురు అభినందిస్తున్నారు.



## ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 2** ఈరోజు ఆస్పరి మండలంలోని స్థానిక జగనన్న కాలనీ నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి వేడుకలను ఆలూరు వైకాపా ఎమ్మెల్యే బుసినె.విరుపాక్షి ఆదేశాల మేరకు ఘనంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పేద వాడి గుండె చప్పుడు, సుదీర పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను చూసి చలించి ఆపై తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మరపురాని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. వారి ఆశయ సాధనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి మళ్లీ రాజన్న రాజ్యాన్ని తెచ్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ అనుబంధ రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులు ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు మరియు వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలి.




### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపయనంలో పయనించాలి.
### నంద్యాలలో ఘనంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

**పల్లె వెలుగు నంద్యాల.** ఉపముఖ్యమంత్రి,పవర్ స్టార్,జన సేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలనే మా కోరిక అని జనసేన నాయకులు భవనాశి శ్రీనివాసులు( వాసు) పేర్కొన్నారు.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 54 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకలకు తెలుగుదేశం యువనాయకులు ఎన్.ఎం.డి.ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా జనసేన నాయకులు భవనాశి నాగ మహేష్, భవనాశి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎం.ఎం.డి.ఫిరోజ్ తో పాటు వారి స్వగ ృహం నుంచి బైక్ ర్యాలీ ఆంజనేయస్వామి గుడి,గాంధీ చౌక్ శ్రీనివాస సెంటర్ మీదుగా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్,జ్యూస్ ను పంపిణీ చేశారు.ర్యాలీ పద్మావతి నగర్ ఆర్చి వరకు కొనసాగింది.అనంతరం భవనాశి స్థలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జన సేన నాయకులు,కార్య కర్తల మధ్య 54 కేజీల భారీ కేకును కట్ చేశారు.జన సేన కార్యకర్తలు రక్తదానం చేశారు.ఈ సందరరేగా భావనాశి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపముఖ్య మంత్రి భవిష్యత్తులో ఎన్ని పదవులు పొందాలన్నారు.ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చూడాలన్నదే మా కోరిక అన్నారు.జనసేన నాయకులు, కార్యకర్తలు ,మా రాజకీయ గురువు టీజీ వెంకటేష్,ఎం. ఎం.డి.ఫిరోజు కు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇంకా బలంగా తయారవ్వాలి అన్నారు.ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధితో పాటు నంద్యాల ప్రాంతం అభివ ృద్ధి జరగాలన్నారు.ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం ప్రకారం విజన్ 2047 ను ముందుకుటేసుకొని వెళ్లాలన్నారు.ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ప్రతి ఏటా అభిమానులు పండుగలా చేసుకుంటారన్నారు.కూటమి ప్రభుత్వం నాయకులు అందరూ కలసికట్టుగా అభివ ృద్ధికి పాటుపడాలన్నారు.ప్రతి కార్యకర్తలు పేరు,పేరున ధన్యవాదాలు తెలిపారు.అనంతరం అందరికీ బోజన సదుపాయం కల్పించారు.



## పాండవగల్లు గ్రామంలో వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 2,** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత ప్రజానాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి మంగళవారం పాండవగల్లు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందరరేగా వైసీపీ మండల ఉపాధ్యక్షుడు గిడ్డయ్య మాట్లాడుతూ... "వైఎస్సార్ ప్రజల కోసం చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివి. రైతులకు ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయానికి ఊతమిచ్చారు. పేదల ఆరోగ్య రక్షణ కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్ర అభివ ృద్ధి కోసం జలయజ్ఞం చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు" అని అన్నారు. ఆయన త్యాగం, సేవలు నేటికీ ప్రజలకు మార్గదర్శకమని, తరతరాలు ఆయన పేరును గౌరవంగా స్మరించుకుంటాయని గిడ్డయ్య పేర్కొన్నారు. వైఎస్సార్ ఆత్మీయత, ఆప్యాయత వల్లనే ఆయన ప్రజల హ ృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ దివ్యాంగుల మండల అధ్యక్షులు హనుమంత రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ డీలర్ సిద్దయ్య, తిక్కయ్య,రాములు,వీరాంజనేయులు, మాజీ డీలర్ చిన్నోడు, హనుమంతు, చిన్నారెడ్డి, చిన్న గిడ్డయ్య, రాంబాబు, భీమలింగ,తిమ్మప్ప, ఈరన్న, రామాంజినేయులు, చిన్న హనుమంతు, ప్రకాష్ తదితరులు పాల్గొని వైఎస్సార్కు నివాళు లర్పించారు.

# మెగా డీఎస్సీ పోస్టులను ఈ మండలాలు కే ప్రాధాన్యత ఇవ్వాలి..

### టీచర్ పోస్టులను భర్తీ చేయాలి..
### ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న జిల్లా ఉపాధ్యక్షుడు యస్. ఈరేష్ డిమాండ్..

**కోసిగి, సెప్టెంబర్ - 02 (పల్లె వెలుగు):** మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ 1 కి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈ సందరరేగా ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న జిల్లా ఉపాధ్యక్షుడు యస్. ఈరేష్ మాట్లాడుతూ అక్షరాస్యతలో దేశంలోనే వెనకబడిన కోసిగి, కౌతాళం మండలాలలో ఉపాధ్యాయుల లేక అక్షరాస్యత శాతం పూర్తిగా తగ్గింది అన్నారు. ఏకపాధ్యాయ పాఠశాలలు రెండు మండలాలలో అధిక సంఖ్యలో ఉన్నాయి. కౌతాళం మండలానికి ఉపాధ్యాయులు లేని పాఠశాలలు కూడా ఉన్నాయని అన్నారు కోసిగి మండలానికి 523, మంది టీచర్స్ పోస్టులు ఖాళీ ఉంటే అక్కడ ప్రైమరీ ఉపాధ్యాయులు 35 మంది హైస్కూల్ ఉపాధ్యాయులు 80 మంది మాత్రమే ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. 405, పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. కౌతాళం మండలం, గ్రామాలలో, 58 పాఠశాలల ఉన్నాయి ఇందులో 15 హైస్కూల్స్, 3 యుపి స్కూల్స్, 30 ప్రైమరీ స్కూల్స్ ఉండగా 55, మంది ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు. 66 మంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారు తెలిపారు. కౌతాళం మండలం, 13,885 మంది విద్యార్థులకు సబ్జెక్టులకు సరిపడే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు విద్యకు దూరమై కూలీ నాలి చేసుకుంటూ వలసలు వెళుతున్నారు అని అన్నారు. అంతేకాకుండా ఇష్టం సారంగా డిప్యూటేషన్ మీద వేరే చోట డ్యూటీలకు వెళుతున్నారు. అలాంటి వారిని పై చర్యలు తీసుకొని డిప్యూటేషన్ మీద ఉన్న ఉపాధ్యాయులు రిలీవ్ చేయాలి అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఖాళీ గా ఉన్న రెండు మండలాలు టీచర్ పోస్టులను భర్తీ చేసి కోసిగి, కౌతాళం మండలం అక్షరాస్యతను పెంచేందుకు క ృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టీచర్ లేని పాఠశాలలకు తాళాలు వేసి బందు నిర్వహిస్తామని హెచ్చరించారు.

స్పందించిన అసిస్టెంట్ డైరెక్టర్ ముందు అక్షరాస్యత వెనుకబడిన ప్రాంతాలు. కోసిగి, కౌతాళం మండలాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని వాటితో పాటు రెండు మండలాలలో ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమిస్తామని, తర్వాత సబ్జెక్టు వారీగా నియమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎస్ ఎఫ్ సిటీ ప్రెసిడెంట్ అభి, రవి సిమోన్ తదితరులు పాల్గొన్నారు.




## చిట్టిబొట్లకు సతీ వియోగం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 2:** చిట్టి బొట్ల భరద్వాజ శర్మ సతీ వియోగానికి గురయ్యారు. శర్మ సతీమణి లక్ష్మీ దేవమ్మ (68) అకస్మాత్తుగా మంగళవారం తెల్లవారుజామున హైదరాబాదులో మ ృతి చెందారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామానికి చెందిన చిట్టి బొట్ల భరద్వాజ శర్మ గ్రామంలో తెలుగుదేశం పార్టీలో సీనియర్ కార్యకర్తగా పనిచేస్తున్నారు. శర్మ గతంలో శ్రీశైలం ట్రస్టీ బోర్డు డైరెక్టర్ గా పని చేశారు. సమాజ సేవలో శర్మ దంపతులు పేరు గడించారు.భరద్వాజ్ శర్మ సతీమణి లక్ష్మీదేవమ్మ ఆకస్మాత్తుగా మ ృతి చెందిన విషయాన్ని బీ కోడూరు గ్రామస్తులు జీరి?ంచుకోలేకపోతున్నారు. ఆమె మ ృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. లక్ష్మీ దేవమ్మ మ ృతి చెందడం పట్ల బండి ఆత్మకూరు మండలంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన క్లస్టర్లు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీదేవమ్మ అంత్యక్రియలు బుధవారం జరుగుతాయని వారి బంధువులు పేర్కొన్నారు

# కర్నూలులో భారీ బందోబస్తుతో గణేశ్ నిమజ్జనం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఈ ఏడాది గణేశ్ చవితి సందర్భంగా కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన 730 వినాయక విగ్రహాల నిమజ్జనం సెప్టెంబర్ 4, గురువారం రోజున ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. 1,858 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు: గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి 1,858 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. ఇందులో అడిషనల్ ఎస్పీలు, 12 మంది డీఎస్పీలు, 72 మంది సీఐలు, 146 మంది ఎస్సైలు, 412 మంది ఏఎస్సైలు, 718 మంది కానిస్టేబుళ్లు, 14 ఏఆర్ సెక్షన్లు, 34 మంది మహిళా పోలీసులు, 17 స్పెషల్ పార్టీ పోలీసులు మరియు 459 మంది హెూంగార్డులు ఉన్నారని ఆయన వివరించారు. భద్రతా చర్యల్లో భాగంగా నిమజ్జనం ప్రక్రియను డ్రోన్లు, సీసీ కెమెరాలు, వీడియో కెమెరాలతో చిత్రీకరిస్తున్నామని తెలిపారు. బాంబు డిస్పోజబుల్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎక్కడైనా అనుమానిత వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే డయల్ 100 లేదా డయల్ 112కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**నిమజ్జనానికి నియమాలు, ట్రాఫిక్ మళ్లింపు:** నిమజ్జనం ప్రశాంతంగా, సంతోషంగా జరిగేందుకు గణేష్ ఉత్సవ విగ్రహ నిర్వాహకులకు, ప్రజలకు ఎస్పీ కొన్ని సూచనలు చేశారు: విగ్రహాల ఊరేగింపునకు అవసరమైన వాహనాలు, క్రేన్‌లను సిద్ధంగా ఉంచి సమయపాలన పాటించాలి. ఊరేగింపు వాహనాలపై చిన్నపిల్లలు లేకుండా జాగ్రత్త వహించాలి. కసీ కెనాల్ ఘాట్లు మరియు కాలువల వద్దకు పిల్లలు, మహిళలు వెళ్ళకుండా చూడాలి. ఊరేగింపులో విద్యుత్ తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇతరుల మనోభావాలను గౌరవించాలి. అల్లరి మూకలపై కఠిన నిఘా ఏర్పాటు చేశారు.

**ట్రాఫిక్ మళ్లింపు:** సెప్టెంబర్ 4, గురువారం ఉదయం 10 గంటల నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అత్యవసర వాహనాలకు (108, అంబులెన్స్, ఫైర్, పోలీసు వాహనాలు) మాత్రమే నిమజ్జన మార్గంలో అనుమతి ఉంటుంది. కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ నుండి రాజ్ విహార్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, వినాయక్ ఘాట్, గాయత్రి ఎస్టేట్ వైపు వాహనాలకు అనుమతి ఉండదు. ఆర్టీసీ బస్సులు మరియు ఇతర వాహనాలు బళ్లారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్, బిర్లా జంక్షన్, మద్దూర్ నగర్ సర్కిల్, సి. క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్ట్ వైపు వెళ్తాయి. ఆత్మకూరు, నంద్యాల, నందికోట్కూరు నుండి నగరంలోకి వచ్చే వాహనాలు సి. క్యాంపు, బిర్లాగేట్, గుత్తి పెట్రోల్ బంక్ నుండి కల్లూరు చెన్నమ్మ సర్కిల్, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంటాయి. హైదరాబాద్, గద్వాల, అలంపూర్ నుండి వచ్చే వాహనాలు తుంగభద్ర బ్రిడ్జి, సంతోష్ నగర్, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుంటాయి. అనంతపురం, డోన్ నుండి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంక్, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంటాయి. నిమజ్జనం పూర్తయిన తర్వాత విగ్రహాల వాహనాలు దేవనగర్, కృష? నగర్ మరియు కల్లూరు బ్రిడ్జి



మీదుగా బయటకు వెళతాయి. జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు, యువత, మత పెద్దలు మరియు మీడియా పోలీసులకు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# విదేశీ విద్యపై అవగాహన సదస్సు

**పాణ్యం సెప్టెంబర్ 2, పల్లె వెలుగు :** మండలంలోనిశాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విదేశీ విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలపై అవగాహన కల్పించడం, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత చదువుల కోసం మార్గదర్శకత్వం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును మరింత మెరుగుపరుచుకోవడానికివిదేశీ విద్యను సాధనంగా చేసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను తెలుసుకుని, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల న్నారు. నాంది ఫౌండేషన్ కెరీర్ డెవలప్మెంట్ సెల్ డీన్ డేవిడ్ కుమార్ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ "పరిశోధన, నైపుణ్యం మరియు అంతర్జాతీయ అనుభవం విద్యార్థుల వృత్తి అభివృద్ధికి కీలకమైయినవనీ, ఈ సెమినార్ ద్వారా వారు కొత్త సంస్కృతులు, విద్యావిధానాలను తెలుసుకుని, తమ దృష్టికోణాన్ని విస్తరించుకోవచ్చన్నారు. సంపత్తి వ్యక్తి శ్రీ రాజీవ్ కాకర్ల (ప్రధాని %--% ఆపరేషన్స్ మరియు బిజినెస్ డెవలప్మెంట్, గ్లోబల్ డిగ్రీజ్) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ :"విదేశీ విద్య అనేది ప్రపంచ స్థాయి అవకాశాలకు తలుపులు తెరిచే ఒక ద్వారం. విద్యార్థులు తమ కలలను ఎత్తుగా ఉంచుకుని, ఈ వేదికను ఉపయోగించి అంతర్జాతీయ వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.




# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 2 పల్లె వెలుగు** డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ ఘాట్ ఇడుపులపాయ వద్ద ఏపీసీసీ చీఫ్ శ్రీమతి వై ఎస్ షర్మిలా రెడ్డి గారితో కలిసి నివాళులు అర్పించిన ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరానీ బాషా.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పాణ్యం: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుండి మంజూరైన చెక్కులను పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితా రెడ్డి మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోయ జయన్న అనే లబ్ధిదారునికి రూ. 43,092/- విలువైన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి క్లిష్ట సమయాల్లో పేద ప్రజలకు ఆర్థిక చేయూత అందించడంలో సీఎం రిలీఫ్ ఫండ్ కీలక పాత్ర పోషిస్తుందని చరితా రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.



# దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు.

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడిగా వైఎస్సార్ చిరస్థాయిగా ఉంటారని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలానీ భాష కొనియాడారు. పార్టీ కార్యాలయంలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిలానీ భాష మాట్లాడుతూ.. వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ల పెంపు, రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలతో వైఎస్సార్ ప్రజలకు ఎంతో సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, జిలానీ భాష, ఖాజా హుస్సేన్, అనంత రత్నం, బతుకన్న, వెంకట్ రెడ్డి, ఖాద్రి, మాలిక్ భాష, రాఘవేంద్ర రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, సుంకన్న, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఏ కోడూరులో పవన్ పుట్టినరోజు సంబరాలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2 :** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో జనసేన నాయకులు పుట్టినరోజు సంబరాలను ఘనంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో తమ నాయకుడు పవన్ కళ్యాణ్ పరిపాలన దిగ్విజయంగా ముందుకు సాగుతూ ఉండాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేకును కోసి కార్యకర్తలకు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జమాల్ బాషా,మాధవ, ఇమామ్ సాహెబ్ పాల్గొన్నారు



# జనసేనాధినేత, డిప్యూటీ సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు...

## జెఎస్పి తాలుకా నాయకులు బి సి నాగరాజు.



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2** ఎమ్మిగనూరు మండలం, కె. తిమ్మాపురం గ్రామంలో తాలుకా జనసేన పార్టీ ప్రధాన నాయకులు, మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి అధ్యక్షులు బి సి నాగరాజు అధ్యక్షతన భారతజాతి ముద్దుబిడ్డ జనసేనాధినేత,డిప్యూటీ సీఎం పవర్ స్టార్ శ్రీ పవన్ కళ్యాణ్ 54వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమం అలాగే కేక్ కటింగ్, బాణసంచా పేళ్ళుళ్ళు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పత్రికా ముఖంగా మాట్లాడుతూ మా ఆరాధ్య దైవం పవన్ కళ్యాణ్ మా జనసైనికులకు, ఫ్యాన్స్ కు నేర్పిన సంస్కారం, సామాజిక సేవ నడవడికలు మమ్ములను ఎంతో వెలకట్టలేని విలువలతో కూడిన జీవితాలకు ప్రభావితం చేశావని కావున ఈ జన్మ ఆయనకు ఈ అంకితం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాలుకా జనసేన పార్టీ నాయకులు బి టి బజారి, క్రిష?, అంపయ్య, జెఎస్పి జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబే



అర్హులైన ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి 7వేల రూపాయలు అన్నదాత సుఖీభవ ఇప్పటికీ అందించడం జరిగిందని , రాబోయే రోజుల్లో మిగిలిన మొత్తాన్ని అందజేస్తారన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. టిడిపి ప్రభుత్వంలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి టిడిపి పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు సూపర్వైజర్ మహేశ్వరి , రాఘవేంద్ర , ఎల్డిసి రాజశేఖర్ , ఆయా గ్రామాల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వై. నాగరాజు..

**కోసిగి, సెప్టెంబర్ - 02 (పల్లె వెలుగు):** మండల కేంద్రంలో మంగళవారం సొంత మార్కెట్లో నియోజకవర్గం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. కమిటీ చైర్మన్ నర్సారెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులుగా నాగరాజు ఎన్నికైనందుకు తమ అగ్రికల్చర్ సంఘంలో ఒక వ్యక్తి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా ఎన్నిక అయినందుకు శ్రీ అప్పాజీ ట్రేడర్స్ పామన్న, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు వై. నాగరాజు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, స్నేహితులు పాల్గొన్నారు.



# కోసిగీ లో రైతుల డిమాండ్స్ డే.. రైతు సంఘం జెండా ఆవిష్కరణ..

**కోసిగి, సెప్టెంబర్ - 02 (పల్లె వెలుగు):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంస్థ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై పిలుపు మేరకు డిమాండ్స్ డే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఎం. గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి, పి పంపను గౌడ్ జిల్లా సహాయ కార్యదర్శి మబ్బు ఆంజనేయ మాట్లాడుతూ దున్నే వాడికి హక్కు కల్పించిన ఘనత ఆంధ్రప్రదేశ్ రైతు సంఘానికే దక్కుతుంది. అదేవిధంగా బ్యాంకులో జాతికరణ రైతులకు పట్టాదార పాస్ పుస్తకాలు కోసం పోరాటం చేసింది. రైతు సంఘమే ప్రస్తుతం వ్యవసాయం ఇబ్బందుల పడింది వ్యవసాయం చేసుకున్న రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక దారుణంగా రైతులు నష్టపోవడం జరుగుతుంది. ఆదుకోవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా చేయడం వలన రైతులు అప్పుల పాలైనారు రైతులు వ్యవసాయం కూలీలుగా మారడం మరియు కొంతమంది ఆత్మహత్య చేసుకోవడం జరుగుతుంది. వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే డాక్టర్ స్వామినాథ్ కమిటీ సిఫర్స్ అమలు చేయాలి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు చట్టబద్ధం చేయాలి. సాగునీరు పూర్తిగా ఇవ్వాలి, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి, రైతులు వ్యవసాయ పంట రుణాలు మాఫీ చేయాలి. ఈ డిమాండ్లు అమ్ములు చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యక్రమాలు నిర్మిస్తామని వాళ్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ మండల అధ్యక్షుడు ఓంకార్ స్వామి.రైతు సంఘం మండల అధ్యక్షులు, పి. తాయన్న, మండల ఉపాధ్యక్షులు గోపాల్, రాము, రాజు, మహాదేవ్, చార్లెస్, వెంకన్న, రాముడు, నాగప్ప , వివిధ రైతులు పాల్గొన్నారు.



# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభ అవార్డు గ్రహీతలైన బాల అకాడమీ ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా గౌరవ సన్మాన సత్కారం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** దక్షిణ ప్రైవేటు లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్.పి.టి.ఎల్.ఓ) మరియు కె.వి.ఆర్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు నంద్యాలకు చెందిన బాల అకాడమీ విద్యా సంస్థ మాథ్స్ ఉపాధ్యాయులు వి. లక్ష్మీనారాయణ మరియు తెలుగు ఉపాధ్యాయులు ఎం. సురేష్ బాబు ఎంపికయ్యారు. విద్యారంగంలో గత 8 సంవత్సరాలుగా బాల అకాడమీలో విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులు గా తీర్చిదిద్దడంలో అందించిన నిర్విరామ కృషిని, విశేషమైన సేవను ,అంకిత భావాన్ని ,కనబరిచిన సూర్తీని గుర్తించిన దక్షిణాది ప్రైవేటు లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ ( ఎస్. పి. టి. ఎల్.ఓ)2025 సెప్టెంబర్ 5 వి తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష?న్ జయంతి సందర్భంగా గుంటూరులో ఏర్పాటు చేసిన సభలో గౌరవనీయులు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పి నాగయ్య చేతులమీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష?న్ జాతీయ ప్రతిభ అవార్డులను ఆగస్టు 31వ తేదీన శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం గుంటూరులో అందించడం జరిగింది. ఈ సందర్భంగా బాల అకాడమీ లో ఘనంగా సభ ఏర్పాటు చేసి అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయులనుగౌరవించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేడం ఎం.మాధవి లత మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల ప్రగతికై కృషి చేస్తూ, పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించినందుకు, ఉత్తమ అవార్డులు సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతి కై నిర్విరామ కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులు అందజేస్తున్న దక్షిణ ప్రైవేటు టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్ పి టి ఎల్ ఓ) వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ సామాన్య విద్యార్థులను సైతం పదవ తరగతిలో 100% మార్కులతో మొదటి ర్యాంకులు సాధించేలా వారు చేసిన కృషిని ,సేవలను కొనియాడారు.




# పాత్రికేయ గణపతి సేవలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన శేషనాగా గణపతిని మంగళవారం సాయంత్రం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, "మట్టి వినాయకుడిని ప్రతిష్టించడం పర్యావరణ పరిరక్షణలో ఒక మంచి సంకేతం. పాత్రికేయ మిత్రులు ఐకమత్యంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ప్రశంసనీయమైన విషయం. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక స్పృహను కలిపిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది" అని తెలిపారు. అలాగే, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమని, మట్టి వినాయకుల ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మంజునాథ్ యాదవ్ విద్యాసాగర్ రామకృష్ణ ప్రసాద్ యాదవ్ పరమేష్ విజయ్ మక్బూల్ సాయికుమార్ నాయుడు హరి తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మార్వో కలిసి సన్మానించిన టిడిపి నాయకులు కర్నూల్ ఎంపీ బస్టిపాటి నాగరాజు ఆదేశాల మేరకు మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు.



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 2 ఆదోని ఎమ్మార్వో రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆదోని రైతులకు ప్రజలకు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు రెవెన్యూ ఇబ్బందులు రాకుండా,వచ్చిన వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఎమ్మార్వో రమేష్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు, బిఎస్ఎన్ఎల్ టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ చాగి.మల్లికార్జున రెడ్డి ధానాపురం ఎస్ఎంసి, రాఘవేంద్ర, నాగేంద్ర నాయకులు కలిసి విన్నవించడం జరిగింది.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి



సి బెలగల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 2 కోడుమూరు నియోజవర్గంలోని సి బెలగల్ మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని కోడుమూరు నియోజవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి ఆదిమూలపు సతీష్ ఆదేశాలకు మేరకు మంగళవారం పార్టీ నాయకులు,కార్యకర్తలు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా విద్యుత్ షాక్ గురైన చందు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ గోవిందరెడ్డి, కోడుమూరు నియోజవర్గ రైతు విభాగం అధ్యక్షులు నరసింహులు, వాలంటరీ భాగం అధ్యక్షులు మల్లికార్జున, డాక్టర్ విభాగం అధ్యక్షులు హారోన్, జిల్లా బూతు కమిటీ కార్యదర్శి తులసి రెడ్డి, సి బెళగల్ సర్పంచ్ పాండురంగన్న, నాగేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, రంగారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్న కొండయ్య, వెంకటేష్, బాయికాటి మద్దిలేటి, మల్లికార్జున్ రెడ్డి, నాగరాజు, తిరుమలేష్, నాగేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



సి బెలగల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 2 జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా జీవితంలో చేస్తున్న సేవ ఎంతో స్ఫూర్తిదాయకమని జనసేన పార్టీ కోడుమూరు నియోజకవర్గం నాయకుడు సంధ్యా విక్రమ్ కుమార్ అన్నారు.మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పించారు సి బెళగల్ పట్టణంలో జనసేన నాయకులు మల్లెపోగు యువరాజ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజువేడుకలను ఘనంగా నిర్వహించారు జనసేన నాయకులు మల్లెపోగు యువరాజ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు.అదే విధంగా శెట్టి బలిజ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు రక్తదానం 40మంది ఇచ్చారు పలువురు జనసేన నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగాయువరాజ్ అధ్యక్షతన జరిగిన సభలో సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడ్డారన్నారు.తన పోరాట పటిమతో ధైర్యంగా సవాళ్లను ఎదుర్కొని జనసేన ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారన్నారు రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలనే చంద్రబాబుతో ప్రధాని మోడీ తో పవన్ కళ్యాణ్ కలిసి ఎన్నికల్లో పోటీ చేశారని అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రజాసేవ యువతకు ఎంతో స్ఫూర్తిగా నిలిచిందని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమల్లోనూ పవన్ కళ్యాణ్ పాత్ర ఎంతో ఉందన్నారు.ప్రజలకు సంక్షేమ,అభివ ృద్ధి పలాలు అందించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేస్తున్న క ృషి అభినందనీయమన్నారు.గ్రామాల అభివ ృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు కేటాయిస్తూ ప్రజాసేవలో తనదైన శైలి ముద్రని వేశారన్నారు.ఈ కార్యక్రమంలో పోలకల్ యువరాజ్ బిల్డర్ నాగరాజ్ ఫారుక్ బ్రాహయ్య పోల స్ పెద్ద వెంకటేష్ మధు మద్దిలేటి హర్షద్ గొల్లలదొడ్డి చాద్ బాషా కర్నూల్ వెంకట రాముడు చాకలి రాజ్ ముందురిటీ బద్రి షేక్షవాలి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రోడ్ల కూడలి నందు గుండెపోటుతో మృతి



బ్రహ్మంగారి మఠం మండలం సెప్టెంబర్ 2 పల్లె వెలుగు కడప జిల్లా అట్లూరు మండలం తంబళ్ల గొంది గ్రామానికి చెందిన పెద్దోల్ల మహేంద్ర (32) బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల కూడలి నందు గుండెపోటుతో మ ృతి చెందడం జరిగింది. మహేంద్ర బ్రహ్మంగారి మఠం నరసన్న పల్లె గ్రామంలో వివాహం చేసుకొన్నాడు. నేడు తంబళ్ల గొంది నుండి అత్త గారి ఊరు అయిన బ్రహ్మంగారిమఠం నరసన్న పల్లేకి వచ్చి, అక్కడ నుండి పని నిమిత్తం బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల కూడలికి వచ్చి తిరిగి అత్తగారి ఇంటికి నడుచుకుంటూ వెళు ్తండగా హార్ట్ ఎటాక్ రావడంతో అకస్మాత్తుగా ఐదు రోడ్ల కూడలి నుండి వెళుతూ అక్కడికక్కడే కుప్పకూలి మరణించడం జరిగింది. మ ృతుడు మహేంద్ర కు భార్య ఝాన్సీ (25), ముగ్గురు కుమార్తెలు కలరు. ఒకరికి 7సం,, ఇంకొకరికి 4సం,, మరొకరికి 2సం,, ప్రస్తుతం వారి భార్య గర్భిణీ ఈ ఘటన తో కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం లో విషాదం నెలకొంది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



గూడూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2 గూడూరు టౌన్ కి చెందిన బోయ రామచంద్రుడు అనారోగ్య కారణాలవల్ల హాస్పిటల్లోచికిత్సచేసుకున్నారు .అనంతరం ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున వారు సహాయం కోసం కోడుమూరు ఎమ్మెల్యేని సహాయము కోరగా సీఎంఆర్ఎఫ్ పథకం కింద అప్లై చేసుకున్నారు. కావున వారికి 40,451.మంజూరు చేయించడం జరిగింది. హాస్పిటల్ లో మరల ఆరోగ్యం బాలేక చికిత్స పొందుతున్నాడని తెలుసుకొని స్వయంగా హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి వారికి మంగళవారం 40,541.రూపాయల చెక్కును అందజేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చెక్కును తీసుకున్న బాధితులు సీఎం నారా చంద్రబాబు నాయుడు మరియు డి విష?వర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి క ృతజ్ఞతలు తెలిపారు.

## ధన్నావాడలో ఘనంగా 16వ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి.....!!!



మైలవరం సెప్టెంబర్ 2 పల్లె వెలుగు వైస్సార్ జిల్లా మైలవరం మండలం ధన్నవాడ గ్రామంలో మండలం వైస్సార్సీపీ అధ్యక్షులు దేవిరెడ్డి మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్ 16 వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజల గుండెల్లో దివంగత నేత వైఎస్ఆర్ ఇప్పటికీ జీవించి ఉంటారని ఆయన పేర్కొన్నారు. తీట్ల వసంత్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ ప్రవేశపెట్టిన పథకాలతో బడుగు,బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, ఆరోగ్యశ్రీ మరియు ఉచిత విద్యుత్, ఫీజు రీమెంబెర్స్ మెంట్ లాంటి పథకాలు వైయస్సార్ గుండెల్లో నుంచి పుట్టిన పథకాలు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి అదుతేమైన జీవితమని ప్రజల గుండెల్లో ఆయన స్థానాన్ని ఎవరు తొలగించలేరని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ధన్నవాడ తీట్ల వసంత్ కుమార్,బచ్చు సుబ్బారెడ్డి జోగి వెంకటరాముడు, రాజేష్, యోబు,పుష్పరాజ్,చెక్క బాలుడు, సంజీవరాయుడు, వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ తొలిసారి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ, నిలకడ, నిబద్ధత కలిగిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. దేశంలోనే కని విని ఎరుగని రీతిలో 100శాతం గెలుపు సాధించినట్లు తెలిపారు.ఈ విజయం కైవసం చేసుకోవడానికి ఎన్నో అటుపోటులను తట్టుకుని పార్టీ నిలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రజాసేవ యువతకు ఎంతో స్ఫూర్తిగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో జన సైనికులు అలగాని సురేష్ గౌడ్ బోనాసిప్రసాదు, చిన్నకులాయి, కళ్యాణ్, నరసయ్య,మణిగౌడ్, వెంకటేష్, వేణు, శ్రీను , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కొనసాగుతున్న పూజలు

### దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి.



శిరివెళ్ల టు (ఇచ్ఛాపురం) సెప్టెంబర్ 2. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం ఈదుపురం గ్రామంలో వినాయక చవితి పూజా కార్యక్రమాలు పూజారి ప్రవీణ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. గణేష్ ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. తదనంతరం పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలోగెలుపొందిన వారికి తన సొంత నిధులతో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏ. నాగమల్లేశ్వరరెడ్డి మాట్లాడుతూ యువకులు ఉత్సాహవంతులలో చిన్నారులలో ప్రతిభా పాటవాలను వెలికి తీసి పోటీ తత్వాన్ని అలవర్చేందుకు ప్రత్యేక క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ పోటీలలో పలువురు మహిళలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగమల్లేశ్వర రెడ్డి దంపతులు మరియు వారి బంధువులు శ్రేయోభిలాషులు ఈదుపురం గ్రామస్తులు పాల్గొన్నారు. హిందూ ధర్మం గురించి గణనాథుని దివ్య చరిత్ర విశిష్టత గురించి వివరించి ఆధ్యాత్మిక భావన పెంపొందినందుకు క ృషి చేశారు. అదేవిధంగా అక్కడికి వచ్చినటువంటి భక్తులందరికీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## కొత్తపల్లె విఆర్ఓ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### బీఎస్పీ పార్టీ జిల్లా కార్యదర్శి తీట్ల రవికుమార్



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 2 ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయితీ కి కొత్తగా వచ్చిన ఇష్టం వచ్చినట్లు దురషోలాడటం మరియు వీఆర్వో ప్రమోద్ చెప్పినట్లు చేయకుంటే మీ ఫైల్ పోయింది నాకు సంబంధం లేదు మళ్ళీ ఫైల్ రెడీ చేసుకో నా ఇష్టం వచ్చినట్లు చేస్తా అని వ్యవహరిస్తూన్నారు ఎవరైనా పెద్దమనుషులు వచ్చి ఆ ఫైల్ మీద సంతకం పెట్టండి సర్ అంటే మీరు మధ్య వర్తిగా వచ్చారు కదా మీరు మనీ ఇవ్వండి లేకుంటే నేను చేయను అని వ్యాహరిస్తున్నారు ఇలాంటి ఉద్యోగులు ఉండటం వలన ప్రజలకు న్యాయం జరుగదు మరియు ప్రజలు సమస్యలు తీరక ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి వీఆర్వో ప్రమోద్ మీద విచారణ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ అజయ్ బాబు కి బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి తీట్ల రవికుమార్ కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....



రుద్రవరం.పల్లె వెలుగు: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ నాగశ్రీజా రెడ్డి తెలిపారు.ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో విస్తారంగా వర్షాలు కురవడం వల్ల పరిసరాలలో నీటి నిల్వలు పెరిగిపోయి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించవలెనని తెలియజేశారు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో జరిగిన ఆశా డే సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వర్షాలు కురవడం వల్ల మన ఇంటి పరిసరాల్లో ఉన్న కుంటల్లో కాలువల్లో మరియు లోతట్టు ప్రాంతాలలో నీటి నిలువలు విపరీతంగా పెరిగిపోయి దోమలు వ ృద్ధి చెందడం మరియు త్రాగునీరు కలుషితం కావడం జరుగుతుందని అందువల్ల మలేరియా డెంగ్యూ మరియు అతిసారా లాంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాటి బారిన పడకుండా ప్రజలు తమను తాము కాపాడుకోవడం కోసం దోమలు కుట్టకుండా దోమతెరలు వాడడం దోమలు పుట్టకుండా ఇంటిలోని డ్రమ్ములు నీటి తొట్టెలు నందు ఉన్న నిలువ నీటిని ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రం చేసుకుని ఏరోజుకారోజు ఫ్రెష్ గా నీరు పట్టుకొని వాడుకోవాలన్నారు. ఆహార పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే భుజించాలని త్రాగునీరు కాచి చల్లార్చి తాగుతూ ఉండాలని తెలియజేశారు .ఈ సమావేశంలో హెల్త్ సూపర్వైజర్స్ మల్లేశ్వరి,రసూల్ మరియు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు.....



రుద్రవరం. పల్లె వెలుగు : దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం రుద్రవరంలోని అమ్మవారి శాల 4 రోడ్ల కూడలిలో వైసిపి నాయకులు, కార్యకర్తలు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరము వారు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం రైతుల అభివ ృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టి అమలుపరిచిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినవారు ఎన్నటికీ మరవరు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ బాలస్వామి, వైఎస్ఆర్ సిపి యువ నాయకులు టి లింగం దిన్నె హరి నారాయణ, టీఏ నరసింహారావు ,కొల్లం పుల్లయ్య, సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా,గఫూర్ సాహెబ్, జాకీర్ హుస్సేన్, సాహెబ్ హుస్సేన్, మాబుహుస్సేన్, నెంబర్ వన్ హుస్సేన్, డి కొట్టాల నాగార్జున, సీమోన్, పాములేటి, మహేంద్ర రెడ్డి, నాగన్న, తెలుగు బాలన్న, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనారిటీ వసతి గృహాల్లో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం.. హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని బాలుర, బాలికల మైనార్టీ విద్యార్థుల వసతి గ ృహాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ చెప్పారు. మంగళవారం ఆయన ఈ వసతి గ ృహాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు వసతిగ ృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. కుర్చీలు ప్లేట్లు ఫ్రిడ్జ్ ఇతర వస్తువులను అందించేందుకు క ృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ అధ్యక్షులు ఇబ్రహీం పాల్గొన్నారు.

## గూడూరులో వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులు



గూడూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2 గూడూరు పట్టణ కేంద్రంలో పాత బస్టాండ్ వైయస్సార్ సర్కిల్ నందు గూడూరు పట్టణ కన్వీనర్ ఆబేలు మండల కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ మాజీ కూడా చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు గూడూరు పట్టణంలో వైయస్సార్ 16వ వర్ధంతి ఘనంగా నిర్వహించాము వైయస్సార్ పేరు వినగానే గుర్తుకు వచ్చేది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడానికి రూపొందించిన పథకమే ఆరోగ్యశ్రీ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహానేత అని ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఆయన పాలనతో చెరగని ముద్ర వేశారని వైయస్సార్ పాలనలో రైతులతోపాటు పేద ప్రజలకు అండగాఉన్నారని కొనియాడారు ఫీజు రియంబర్స్మెంట్.108.104.ఆరోగ్య శ్రీ ఉచిత విద్యుత్ జలయజ్ఞం వంటి పథకాలతో ప్రజల్లో చెరగని ముద్ర వేశారని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ మున్సిపల్ చైర్మన్ జులబాల వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ పిఎన్ అస్లాం లక్ష్మన్న వైయస్సార్సీపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జడ్పిటిసి జె వెంకటేశ్వర్లు రైతు విభాగ జిల్లా కార్యదర్శి క ృషా?రెడ్డి ఎల్లారెడ్డి కౌన్సిలర్. కోడుమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కుమార్ కౌన్సిలర్ విజయుడు నందకిషోర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి భాస్కర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి తిమ్మారెడ్డి చిలకలు రఘురాంరెడ్డి గూడూరు పట్టణ ఉపాధ్యక్షులు హబీబ్ గంగాధర్ మాజీ సింగిల్ విండో మెంబర్ సత్యాలు ప్రతాపు అంజి మద్దిలేటి మధు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు






# నంద్యాలలో ఘనంగా డిప్యూటీ సీ.ఎం. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

**నంద్యాల ప్రతినిధి సెప్టెంబర్ 02 (పల్లె వెలుగు)** ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నంద్యాల పట్టణంలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్ ఆవరణలో, పద్మావతి నగర్ లో రక్తదానం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను జనసైనికులు చేపట్టారు. జనసేన నాయకులు సుధా మోహన్ రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పండుగగా అభివర్ణించారు.

కూటమి ప్రభుత్వం ద్వారా మంచి రోజులు వచ్చాయని, జనసేనాని నాయకత్వంలోనే పనిచేస్తామని కన్వీనర్ పిడతల సుధాకర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ యువతకు అన్నగా, తల్లులకు కొడుకుగా, ఆడపడుచులకు సోదరుడిగా ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉంటున్నారని జనసేన నాయకులు భవనాసి వాసు, భవనాసి నాగ మహేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పబ్బతి రవి, రెడ్ రోజ్ క ృష?, మిద్దె వెంకటసుబ్బయ్య, సాయి, సుబ్బారెడ్డి, సుకుమార్, జన సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ప్రతిభా అవార్డు అందుకున్న కొర్రపోలు రామలింగం..



**నంద్యాల ప్రతినిధి:: సెప్టెంబర్ 02 (పల్లె వెలుగు)** నంద్యాల పట్టణం చెందిన శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల కోఆర్డినేటర్ కొర్రపోలు రామలింగం డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ నేషనల్ ప్రతిభా అవార్డును అందుకున్నారు. సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్.పి.ఎల్.టి.ఓ) సంస్థ డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ నేషనల్ ప్రతిభా అవార్డుకు ఎంపిక చేయగా గుంటూరులోని లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కాఖర్యక్రమం జరిగింది. విజయవాడ సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్, కెవిఆర్ జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవార్డు అందించారు. , ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా గుంటూరు - క ృషా? ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు , ప్రత్యేకాన్వితులుగా హాజరైన డాక్టర్ కె. మోజస్ , పి.రాణి శ్రీ అమ ృతవర్షిణి , డాక్టర్ కన్నా మాస్టార్ , కాటూరి వెంకటేశ్వరరావు , జిపి రెడ్డి , ఎండి మున్నా , టి. మస్తాన్రావు , ఎంజివి రవీంద్రనాథ్, మాధవీలత, కెఆర్ శేషాద్రిరావు , ఎంఎ గఫార్, జి. జనార్ధనరెడ్డి , పి. జస్వంత్కుమార్ ప్రసంగించారు. సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా విద్యార్థులకు ఉత్తమ బోధన అందించారని తెలిపారు. గత 16 ఏళ్లుగా శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తూ ఇంగ్లీష్ బోధన సాగిస్తూ ఉత్తమ విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యంగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చారన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ నేషనల్ ప్రతిభా అవార్డు అందుకున్న పాఠశాల కోఆర్డినేటర్ కుర్రపోలు రామలింగంను గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డితో పాటు గురురాజా ఉపాధ్యాయుల బ ృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి షేక్షావల్లి రెడ్డి క్రమశిక్షణ నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు రామలింగమని కొనియాడారు. విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడే వ్యక్తి అని తెలిపారు.



# పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేసిన గొప్ప వ్యక్తి వైఎస్సార్

**- వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారు..**

**- సంక్షేమానికి కొత్త భాష్యం చెబుతూ.. అభివృద్ధిని పరుగులు పెట్టించిన మహానేత వైఎస్ఆర్..**

**- మండుటెండలను సైతం లెక్కచేయకుండా చేవేళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు ప్రజా ప్రస్థానం పేరిట పాదయాత్ర చేపట్టి, కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్ దక్కుతుంది..**

**- వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్సార్..**

**భూపాలపల్లి సెప్టెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** అనునిత్యం రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. సంక్షేమానికి కొత్త భాష్యం చెబుతూ.. అభివ ృద్ధిని పరుగులు పెట్టించిన మహానేత వైఎస్ఆర్ అని ఎమ్మెల్యే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో మండుటెండలను సైతం లెక్కచేయకుండా చేవేళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు ప్రజా ప్రస్థానం పేరిట పాదయాత్ర చేపట్టి, కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుంచి సీఎం వరకు అనేక పదవులను చేపట్టారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.




# మరపురాని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి..!

**- పెద్దకడుబూరులో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి.**



**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం సెప్టెంబర్ 02 :-** పెద్దకడుబూరు మండలం వైసీపీ అధ్యక్షులు బాపురం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఉన్న వైఎస్ఆర్ 16 వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి వైసీపీ నేతలు వైఎస్ఆర్ కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మరియు వైసీపీ మాజీ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజల గుండెల్లో దివంగత నేత వైఎస్ఆర్ ఇప్పటికీ జీవించి ఉంటారని ఆయన పేర్కొన్నారు. వైయస్సార్ ప్రవేశపెట్టిన పథకాలతో బడుగు,బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, ఆరోగ్యశ్రీ మరియు ఉచిత విద్యుత్, ఫీజు రీమెంబెర్స్ మెంట్ లాంటి పథకాలు పేద ప్రజల కోసం వైయస్సార్ గుండెల్లో నుంచి పుట్టిన పథకాలు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ది అదుతేమైన జీవితమని ప్రజల గుండెల్లో ఆయన స్థానాన్ని ఎవరు ఎప్పటికి తొలగించలేరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘురామ్, ఉప సర్పంచ్ విజేంద్ర రెడ్డి, భ్రమ్మయ్య ఆచారి, చిన్నతుంబళం వైసీపీ నాయకులు కె.పి యల్లప్ప, జాము మూకయ్య, జాము వీరేష్, జాము కామయ్య, జాము ఆంజనయ్య,ముక్కరన్న, అర్లప్ప, మురవణి పరమేష్, సుందరం, ప్రసాద్, లోకేష్, సుధ, దస్తగిరి, ఈరన్న, శాంతిమూర్తి, రామాంజి, ఆంజనయ్య, మరియు పాల్గొన్నారు...

# ఘనంగా వినాయక చవితి వేడుకలు హాజరైన :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి మట్టి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి,అందరికీ వినాయకుని ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు.అనంతరం మాట్లాడిన ఆయన పర్యావరణహిత గణేశులనే ప్రతిష్‘ంచుకోవాలని, జిల్లా ప్రజల శుభకార్యాలు సదా సఫలమయ్యేలా గణనాయకుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నాలు తొలగి ప్రజలు సుఖ శాంతులు, సౌభాగ్యాలతో విరాజిల్లాలని, అభివ ృద్ధిలో జిల్లా రోల్ మోడల్ గా నిలవాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, సిపిఓ బాబూరావు, సి సెక్షన్ ఎఓ ఎన్ శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్, ఐడిఓసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గోముఖి కొరకు నగదు అందజేత





**భూపాలపల్లి సెప్టెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రానికి చెందిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో కార్తీకమాసంలో నవగ్రహ శివలింగ ప్రతిష్టాపన పూజ కార్యక్రమం జరగనున్నట్లు కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గణపురం మండలం కేంద్రానికి చెందిన యాంసాని రమాదేవి రాజన్న దంపతులు ఆలయంలో ప్రతిష్టాపన జరగనున్న శివలింగానికి నిత్య అభిషేకానికి అవసరమైన గోముఖి కొరకు 6.000 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులకి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు.

## చిట్యాల పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ:ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్



**భూపాలపల్లి సెప్టెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ స్టేషన్ పరిసరాలను సమగ్రంగా పరిశీలించి, సిబ్బందిని వివిధ అంశాలపై మార్గనిర్దేశం చేశారు.తనిఖీలో భాగంగా స్టేషన్ రికార్డులు,కేసుల రిజిస్టర్లు,ఎఫ్ఐఆర్ పుస్తకాలు, సీజ్ రికార్డులు, గస్తీ పుస్తకాలు, స్టేషన్ డైరీ మరియు ఇతర పత్రాలను సవివరంగా పరిశీలించారు.కేసుల దర్యాప్తు వేగంగా,పారదర్శకంగా జరగాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు.తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్మించిన రిసెప్షన్ రూంను ప్రారంభించారు. ప్రజలు సులభంగా ఫిర్యాదులు నమోదు చేసుకునే విధంగా, స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించేలా రిసెప్షన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.అనంతరం స్టేషన్ ప్రాంగణంలో వనమహోత్సవం,కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నాటి మొక్కలను సంరక్షించడం కూడా బాధ్యతగా తీసుకోవాలని ఎస్పి సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ.సంపత్ రావు,సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, సిబ్బంది, పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం

**- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి..**

**- చిట్యాల ఆదర్శ పాఠశాల, కళాశాల మరియు వసతి గ ృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే..**

**- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే..**

**భూపాలపల్లి సెప్టెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల మరియు వసతి గ ృహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఎమ్మెల్యే కు పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది మరియు విద్యార్థులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే తరగతి గదుల్లో కలియ తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పాఠశాల గ్రౌండ్లో వర్షపు నీరు నిలుస్తుందని విద్యార్థులు ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకురాగా, అట్టి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థుల వసతి గ ృహంలో వేడినీళ్ల కొరకు గ్లీజర్, దోబీ ఘాట్ కావాలని అడగ్గా, వెంటనే ఎమ్మెల్యే సంబంధిత శాఖ ఏఈ జీవన్ కుమార్ కు ఫోన్ చేసి అట్టి పనులకు అవసరమైన ఎస్టిమేట్స్ తయారు చేయాలని కోరారు. వీలైనంత త్వరగా అట్టి పనులను ప్రారంభించి, పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు పెడుతున్న భోజనం బాగుందని ఎమ్మెల్యే సంత ృప్తి వ్యక్తం చేశారు. పప్పు కూర, సొరకాయ కూర, చారు, పెరుగు అన్నీ కూడా బాగున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గ ృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేత ృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు క ృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.



# పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం.





## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 2, పల్లె వెలుగు** ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం సుందర శాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ .... భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారని, గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారని, ఇలాంటి సందర్భంలో ఈ సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. సుమారు 200 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు రాష్ట్ర మంత్రి ద ృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి, ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా క ృషి చేస్తామని తెలిపారు. దుగ్నేపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగూడెం, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల వరకు అమలు చేస్తుందని తెలిపారు. గ్రామంలో నీటి అవసరాలను తీర్చేందుకు బోర్ వెల్ లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యం ద ృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావితం ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో పాటు ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు చెన్నూర్ పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడికి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టు సుధాకర్ గౌడ్ ను సన్మానించిన గౌడ సంఘం నేతలు..



**భూపాలపల్లి సెప్టెంబర్ 02 పల్లెవెలుగు ప్రతినిధి:** సీనియర్ జర్నలిస్టు తడుక సుధాకర్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం నేతలు మంగళవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనంసాక్షి బ్యూరో గా పనిచేస్తున్న తడక సుధాకర్ గౌడ్ ఇటీవల టీఎస్ జెయు రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియామకం అయ్యారు. కాగా సుధాకర్ గౌడ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి సభ్యులు కంకటి రాజవీరు గౌడ్ తో పాటు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సుధాకర్ కు శాలువాను కప్పి, పూలబోకే అందించి సన్మానం చేశారు. సుధాకర్ మరిన్ని పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, కోలా తిరుపతి గౌడ్, కె.వి అశోక్ గౌడ్, జక్క రమేష్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గొడిశెల సునీల్ కుమార్ గౌడ్, జాన లక్ష్మణ్ గౌడ్, కునూరు భగత్ గౌడ్, శ్రీపతి శివగౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, ముత్యాల ప్రశాంత్ గౌడ్, గౌని శివ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పై సిబిఐ విచారణ .. కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకా..

- కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టే కుతంత్రం.
- గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు కుట్రలు
- బాబు మోడీ లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు.
- బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ దే
- రైతులకు సకాలంలో యూరియా అందించాలి. బడేనాగజ్యోతి

బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి





**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 ( పల్లె వెలుగు న్యూస్)** కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి పోస్ట్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాళేశ్వరం విచారణ పేరుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని అన్నారు. తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టుగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుట్రలు చేస్తున్నారని ఆమె అన్నారు. కాళేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం చేసినట్లు లేనని ఆమె పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయని అలాంటి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ కుప్పకూలినప్పుడు సుంకిసాలులో సైడ్ వాల్ కూలితే, కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని బడే నాగజ్యోతి గుర్తు చేశారు. పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతులో నిలుస్తున్న కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని అణిచివేసే కుట్రలు తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలన్నారు. అదేవిధంగా ములుగు జిల్లాల్లో రైతులకు సకాలంలో యూరియా అందించాలని రైతులు ఇబ్బంది పడుతున్న కూడా నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి సీతక్క పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందనీ దీనికి ప్రధాన కారణం సమ్మర్ లో వచ్చే యూరియా రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసుకోకపోగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.. రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో నిలదీయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరామ్ నాయక్, పోమా నాయక్, భూక్య మురళి, కోగిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి, గొర్రె సమ్మయ్య, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, దాసరి రమేష్, మెరుగు సంతోష్, మసిపెద్ది సత్యనారాయణ రావు, భూక్య అమర్ సింగ్, మూదం సాగర్, వాంకుడోత్ రాందాసు, దూడబోయిన శ్రీనివాస్, ఇరుప విజయ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలి.

**- మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి.**
**- చంద్రు పట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరూరు పి. హెచ్. సి. ఆకస్మిక తనిఖీ చేసిన ...**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యటన.**

**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02( పల్లె వెలుగు న్యూస్)** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

మంగళవారం వాజేడు మండలం టేకుల గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఇందిరమ్మ బిల్లులు పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు జరుగుతున్నాయ, ఏఏ దశలో ఉన్నాయని, పనులు జరిగినంత వరకు ఫోటో కాప్చర్ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా ఇండ్లు పనులు వేగంగా పూర్తి చేయాలని, ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఇల్లు రానివారు అధైర్య పడద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇండ్లను మంజూరు చేయబడునని అన్నారు.



**చంద్రు పట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ:** కలెక్టర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు . వంట గదిని మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి స్కూళ్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. కట్టెల పొయ్యి మీద వంట చేయవద్దని గ్యాస్ పొయ్యి నీ వినియోగించాలని మధ్యాహ్నం భోజనం కార్మికులకు సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్రలను తదితర సామాగ్రిని పంపిణీ చేసిన నేపథ్యంలో వాటిని సక్రమంగా వినియోగించుకొని పరిశుభ్రంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

**పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కలెక్టర్:** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో ఏ ఒక్క వైద్య ఉద్యోగి నిర్లక్ష్యం వహించకూడదని లేనియెడల వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. జిల్లా స్థాయిలో తయారుచేసిన ప్రణాళికల షెడ్యూల్ను , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో సూపర్వైజర్స్ ప్రణాళికల ప్రకారము కార్యక్రమాల అమలు ఏ విధంగా జరుగుతుందని నిరంతరం పర్యవేక్షించాలని, ఆశా కార్యకర్తలు ప్రతిరోజు 20 ఇంటింటి సందర్శన కావించి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి వారికి మందు బిల్లలను ఇచ్చి, రెండు రోజులైనా కూడా జ్వరము తగ్గకుండాట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు. అత్యవసర మందులతో పాటు ఇతర ఔషధాలను నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ మందుల గదిని ఇన్ పేషెంట్ వార్డులను రూములను సందర్శించి రిజిస్టర్ లను రికార్డులను తనిఖీ చేశారు. పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క వైద్యులనీతో వైద్య సేవలు అందించడంలో ఒత్తిడిని తగ్గించడానికి, ఒక మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ను ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎం పి ఓ శ్రీకాంత్, ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాహీల్, ఆర్ ఐ కుమార స్వామి, పి ఆర్ ఏ ఈ ప్రభాకర్, ఆరోగ్య విస్తరణ అధికారి వేణుగోపాల క ృష? , ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**వెల్దండ సెప్టెంబర్ 02 పల్లె వెలుగు దినపత్రిక:** నాగర్ కర్నూల్ వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ డాక్టర్ వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు అమలుపరిచి, పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, వైద్య సేవలో ఆరోగ్యశ్రీ, అంబులెన్స్ సేవలు స్థాపించి ప్రజల హ ృదయాలలో వైయస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట. వెంకటయ్య గౌడ్, క ృష? ముదిరాజ్, గుద్దటి. కిస్టాల్, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, ఎర్ర శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముదిగొండ రమేష్, కడారి . శ్రీనివాస్ పాల్గొన్నారు.



# చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడు.



## పూజలు నిర్వహించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 2, పల్లె వెలుగు** చెన్నూరు పట్టణంలోనిస్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి వివేక్ వెంకటస్వామిరాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గణనాధుని కోరుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...చెన్నూరు మండలంలోని సుందరశాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో పంట నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించామని, ఇది ప్రజా ప్రభుత్వం అని అన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో పత్తి పంట పూర్తిగా నష్టపోయిందని మంత్రి ద ృష్టికి తీసుకెళ్లిన రైతులు. సుమారు 200 ఎకరాల పంట నష్టపోయినట్లు మంత్రికి రైతులు తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి రైతులకు భరోసాను కల్పిస్తూ పంట నష్టం గురించి వ్యవసాయశాఖ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకునీ, ఎవరు ఆందోళన చెందవద్దని నష్టపోయిన రైతులకు ప్రజా పాలన ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసాను కల్పించారు.



రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న

# కాంగ్రెస్ సర్కార్?

## బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి.యాదగిరి



**వెల్దండ సెప్టెంబర్ 2, పల్లె వెలుగు దినపత్రిక:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడు. కెసిఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగితే శాస్త్రీయంగా నిరూపించాలి. సిబిఐ విచారణను వెనకకి తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా ప్రభుత్వం పేరుతో పగ సాధింపులకు పాల్పడరాదని కోరారు. ఈ కార్యక్రమంలో పోలే. అశోక్, తగుల్ల.కొండల్ యాదవ్, ఈదులపల్లి శ్రీనివాసులు, పిల్లి శ్రీను, అన్వర్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి దాతలు విరాళాలు

**-విరాళాలు అందజేసిన వారికి దేవాలయ కమిటీ సభ్యులు ఘన సత్కారం...**



**చారకొండ సెప్టెంబర్ 02 పల్లె వెలుగు దినపత్రిక:** జేపల్లి గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ అభివృద్ధికి మంగళవారం పలువురు నుంచి భారీ విరాళాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ నృపాల్ నాయక్ దేవాలయ అభివృద్ధికి రూ.35,116, పెద్దాపురం విద్యుత్ ఆపరే టర్ పోలేరాజు రూ.10,116, కాంగ్రెస్ పార్టీ చారకొండ మండల అధ్యక్షులు జమ్మికింది బాలు రామ్ రూ. 5,016, జూపల్లి విద్యుత్ శాఖ లైన్ మెన్ యం.డి. అయూబ్ ఖాన్ (వం గూరు) రూ.5,116, నెమలిగుట్ట తండాకు చెందిన మునిరాం రాథోడ్ రూ.2,500,బిఆర్ఎస్ పార్టీ జూపల్లి గ్రామకమిటీ అ ధ్యక్షులు దేరంగుల శ్రీరాములు రూ.2, 116, చారకొండ మండలం రోడ్డు క్రాస్ సొసైటీ కార్యదర్శి పరంజ్యోతి (జూపల్లి) రూ.2,016 విరాళంగా అందజేశారు. విరాళాలు అందజేసిన వారికి దేవాలయ కమి టీ సభ్యులు శాలువాతో సత్కరించి, ప్ర త్యేక అభినందనలు తెలి పారు. ఈ కా ర్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు విద్యుత్ శాఖ లైన్ మెన్ శ్రీనివాసులు, కిరాణం షాపు వెంకటయ్య, ఆర్టీసీ సైదులు, అరవింద, వి.వెంకటేష్, శేఖర్, రమేష్, పరశురాం, మధు, ప్రశాంత్, నరేందర్, గ్రా మస్తులు, యువకులు తదితరులు ఉ న్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కు వినతి.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 02 పల్లె వెలుగు** శ్రీరాంపూర్ లోని ఆర్కే సిక్స్ లో ఉన్నటువంటి అంబేద్కర్ క్రీడా మైదానం, కృష? కాలనీలో ఉన్నటువంటి శాంతి మైదానాన్ని క్లీనింగ్ చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈరోజు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ అధ్యక్షులు జల్లి సతీష్ మాట్లాడుతూ.... కోల్ బెల్ట్ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల పిల్లలు అధికంగా ఉన్నారని, ఈ ప్రాంతంలో ఆటలాడుకోవడానికి, చదువుకోవడానికి ఒక లైబ్రరీ, అలాగే మానసిక ఉల్లాస కోసం ఒక ఓపెన్ జిమ్, అందుబాటులోకి తీసుకు వచ్చినట్లయితే యువకులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలియజేశారు. ఇట్టి ప్రతిపాదనకు జనరల్ మేనేజర్ శ్రీరాంపూర్ తప్పకుండా చేస్తానని సానుకూలంగా స్పందించారని ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని, మంచి కార్యక్రమాలకు యువత ముందుండి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డపాక లక్ష్మణ్, కుక్క తిరుపతి, ఉపాధ్యక్షులు జాగిరి రాజశేఖర్, పైడిపల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి రామంచ మహేష్, రాచర్ల అనిల్ కుమార్, కార్యదర్శులు ఎస్ కే పాషా, రామకృష?, సహాయ కార్యదర్శి దొంగ్రి శ్రీనివాస్, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల,వరదల వల్ల జరిగిన నష్టం ప్రతిపాదనలు ఇవ్వాలి :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి సెప్టెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రకృతి విపత్తుల కారణంగా దెబ్బతిన్న పనులకు,పంటలకు ప్రతిపాదనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం ప్రతిపాదనలు తయారు చేయు అంశంపై రెవెన్యూ, పంచాయతీ రాజ్,ఇరిగేషన్,వైద్య,విద్య,ఆర్ అండ్ బి,మహిళా సంక్షేమ,తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రకృతి విపత్తుల నిర్వహణలో భాగంగా దెబ్బతిన్న పనులు మరమ్మతులు, పరిహారాన్ని అందచేయుటకు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు.పారదర్శకంగా, వేగవంతంగా సహాయం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిధుల వినియోగంపై సమయానుకూలంగా నివేదికలు సమర్పించాల్సిందిగా సూచించారు.అదేవిధంగా విపత్తు సమయంలో తక్షణ సహాయ చర్యలు,పునరావాస కార్యక్రమాలపై ప్రణాళికాబద్ధంగా పని చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించాలి

### వ్యవసాయ శాఖ అధికారుల,ఫెర్టిలైజర్ షాపుల యజమానులతో జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** పంటలకు నానో యూరియా వాడకంపై రైతులు అవగాహన కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని తన ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు,ఫెర్టిలైజర్ షాపుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు.జిల్లాలో రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించాలని గ్రామ స్థాయి నుండి ఫెర్టిలైజర్ షాపుల యజమానులు రైతులకు నానో యూరియా వాడకం పై అవగాహన కల్పించాలని తెలిపారు.నానో యూరియా వాడకం వల్ల రైతులకు దిగుబడితో పాటు లాభం చేకూరుతుందని తెలిపారు. జిల్లాలో యూరియా సరఫరా జరుగుతుందని, ఇక ముందు రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతులకు సైంటిస్టులతో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబు రావు, వ్యవసాయశాఖ అధికారులు, ఫెర్టిలైజర్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 2 ( పల్లె వెలుగు)** వెంకటాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు, గ్రామ ప్రజలు, యువత, పెద్ద సంఖ్యలో హాజరై వైఎస్ఆర్ సేవలను స్మరించుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చిరస్మరణీయమని పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ గూడుకట్టుకున్నారని కొనియాడారు. కార్యక్రమం ప్రారంభంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం పలువురు ప్రసంగిస్తూ వైఎస్ఆర్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనియాడారు. ముఖ్యంగా రైతుల కోసం తీసుకువచ్చిన పథకాలు, ఆరోగ్యశ్రీ వంటి సంచలనాత్మక కార్యక్రమాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడం సాంబశివరావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ?, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జలిగంపల కళాధర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాధనపల్లి శ్రీను,సీనియర్ నాయకులు మద్దుకూరి ప్రసాదు, బాలసాని వేణు, గాంధర్ల నాగేశ్వరరావు, తిప్పని సమ్మయ్య, సుంకరి రంగయ్య నాయుడు, కారం వీర్రాజు, దర్రా రవి, గుండమళ్ళ కిరణ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీల అమలు కోరకు బిజెపి రిలే నిరాహార దీక్ష

**- హాజరుకానున్న బిజెపి రాష్ట నేత ఆచారి**



**కల్వకుర్తి సెప్టెంబర్ 2,** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 60 హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడాన్ని నిరసిస్తూ కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా నేటినుండి గ్రామ పంచాయతీల కార్యాలయాల ముందు బిజెపి కార్యకర్తలు నాయకులు ఒకరోజు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ బిజెపి పార్టీ అధికార ప్రతినిధిని ఘనంగా సత్కరించిన మున్సిపాలిటీ బీజేపీ పార్టీ నాయకులు.



**నాగర్ కర్నూల్ జిల్లా సెప్టెంబర్ 02, ( పల్లె వెలుగు )** మంగళవారంఆమనగల్ బిజెపి పార్టీ కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి గారికి ఘన స్వాగతం పలికిన బిజెపి పార్టీ నాయకులు ఘనంగా సత్కరించడం జరిగింది వారితోపాటు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి గారు మరియు బిజెపి పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, జిల్లా కౌన్సిల్ నంబర్ చెక్కల లక్ష్మణ్, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఎర్రవోలు మహేష్, మల్లయ్య యాదవ్, శంకర్రావు,లక్ష్మణ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2బి బార్ నిర్వహణకు లాటరీ..

కమిషనర్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఏపి, మంగళగిరి వారి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ సమక్షంలో, వైస్సార్ కడప జిల్లా వారి ఆధ్వర్యం లో 2025-28 సంవత్సరానికి 2%డీ% బార్ ఓపెన్ కేటగిరీ కి రినోటిఫై చేయబడిన బార్ కి లాటరీ నిర్వహించారు. కడప స్టేషన్: - రీనోటిఫై చేయబడిన బార్లలో 01 బార్ కి లాటరీ నిర్వహించిది విశ్వనాథ రెడ్డి అను దరఖాస్తు దారునికి కేటాయించడమైనది. ఈ సమావేశములో డిప్యూటీ కమీషనర్, కడప జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, వైఎస్ఆర్ కడప మరియు కృష?కుమార్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, విశ్వనాథ రెడ్డి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు .

# ఆరు గ్యారంటీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలి

## బిజెపి ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్షా




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 02, పల్లె వెలుగు దినపత్రిక:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని, వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి లు అన్నారు. మంగళవారం వెల్దండమండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామ పంచాయతీలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్షా చేపట్టారు. ఈ నిరాహార దీక్షకు ముఖ్య అతిథులుగా పాల్గొని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ ముఖ్యఅతిథిగా పాల్గొని మద్దతుగా వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వృద్ధాప్య పెన్షన్లు 4వేల రూపాయలు, దివ్యాంగుల పెన్షన్ 6వేల రూపాయలు, మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు భేషరతు వెంటనే అమలు చేయాలన్నారు. యూత్ డిక్లరేషన్ ద్వారా నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి 4000 వెంటనే చెల్లించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలని, లేనిపక్షంలో నిరాహార దీక్షలు, ధర్నాలు విస్తృతం చేసి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పేద ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో బిజెపి పార్టీ ప్రజల పక్షాన ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు గడుస్తున్న ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని మండిపడ్డారు. 2లక్షలపైగా ఉన్న రైతులకు పంట రుణమాఫీ వెంటనే పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శారదమ్మ, మండల అధ్యక్షుడు కురుమిద్ద యాదగిరి, ఆచారిన్న మిత్రమండలి పరమేష్ గౌడ్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు అంకోజుశ్రీనివాస్ చారి బిజెపి నాయకులు బాలస్వామి, జంగయ్య యాదవ్, పబ్బు చక్రవర్తి, సుబ్బయ్య గౌడ్, బిజెపి ముఖ్య నాయకులు ఉన్నారు




## వినాయక నిమజ్జనాలు ఉన్నందున నాగనూల్ చెరువు దగ్గరికి వెళ్లి ఏర్పాట్లను పరిశీలించి జిల్లా పోలీస్ ఆఫీసర్లకి సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ.

### గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులందరికీ..జిల్లా ఎస్పీ ముఖ్యమైన సూచనలు



**నాగర్ కర్నూల్ జిల్లా సెప్టెంబర్ 02, ( పల్లె వెలుగు దినపత్రిక)** వర్షాలు కురిసినందున జిల్లాలోని అన్ని గ్రామాలలోని చెరువులు నిండి ఉన్నాయి జిల్లాలోని నాగర్ కర్నూల్,కొల్లాపూర్, అచ్చంపేట,కల్వకుర్తి పట్టణాలలో మునిసిపల్ శాఖ%ఉ%రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత నిమజ్జన ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది పట్టణంలో అన్ని గణేష్ విగ్రహాలను నాగనూల్ చెరువులో నిమజ్జనం చేయుటకు గాను ఏర్పాటు.నాగర్ కర్నూల్ పట్టణంలో తొమ్మిదో రోజు అనగా04/09/2025 నాడు ఎక్కువ సంఖ్యలో నిమజ్జనాలు ఉన్నందున ఆప్రదేశంలో లైటింగ్,రెండు క్రేన్లు,24 గంటలు పోలీస్ సిబ్బంది,గజ ఈతగాలను నియమించడం జరుగుతుందిభక్తులందరికీ పోలీస్ శాఖవారి విజ్ఞప్తిచెరువులన్నీ నిండి ఉన్నాయి..కాబట్టి దయచేసి ఎవరు కూడా త్రాగిన మైకంలో ఎవరు కూడా నిమజ్జన ప్రదేశానికి రావద్దని,నిమజ్జన సమయంలో ఎవరు కూడా చెరువులోకి దిగవద్దని హెచ్చరికనిమజ్జన సమయంలో తల్లిదండ్రులతో పాటుగా పిల్లలు కూడా నిమజ్జన ప్రదేశానికి వచ్చినట్లయితే వారిని జాగ్రత్తగా చూసుకోవాలి.పిల్లలు ఎవరిని కూడా చెరువులోనికి దిగకుండా చూసుకోవాలిమీకు ఏదైనా సమస్య వచ్చినట్లయితే డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 57709 గాని సమాచారం ఇవ్వగలరు భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తిచేశారు

## అంత్యక్రియల దాక వెళ్లిన కార్యకర్తను బ్రతికించిన అభిమాన నేత పచ్చబొట్టు



**నాగర్ కర్నూల్ జిల్లా సెప్టెంబర్ 02, ( పల్లె వెలుగు దినపత్రిక)** వనపర్తి పట్టణంలోని పీర్లగుట్టలో ఘటన..బీఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై అభిమానంతో ఛాతీపై ఆయన పచ్చబొట్టు వేయించుకున్న తైలం రమేశ్ (49) అనే వ్యక్తి అయితే వనపర్తి పీర్లగుట్టలోని బంధువుల ఇంటికి వచ్చి అల్పాహారం తిన్న తర్వాత అస్వస్థతకు గురైన రమేశ్‌తర్వాత ఎలాంటి చలనం లేకపోవడంతో అందరూ చనిపోయాడని భావించి..అందరినీ పిలిచి అంత్యక్రియలకు సైతం ఏర్పాట్లు చేసిన కుటుంబసభ్యులను ఈ విషయం బీఆర్ఎస్ నాయకుడు నిరంజన్ రెడ్డికి తెలిసి తన అభిమాన కార్యకర్త చివరిచూపు కోసం రాగా..ఈ క్రమంలో రమేశ్ ఛాతీపై ఉన్న తన పచ్చబొట్టును చూస్తుండగా ఊపిరి పీల్చుకుంటున్నట్లు అనుమానం వచ్చి వెంటనే రమేశ్ పై ఉన్న పూలమాలలు తీయించిన నిరంజన్ రెడ్డి అనంతరం పేరు పెట్టి పిలవగా కొద్దిగా కనురెప్పలు కదిలించడంతో ఆసుపత్రికి తరలించి..చికిత్స అందించగా గంట తర్వాత కళ్లు తెరవడంతో ఆనందాశ్చర్యాలకు గురైన కుటుంబసభ్యులు,బంధువులు

# ప్రీ ప్రైమరీ స్కూల్ లో ఉద్యోగాలకు దరఖాస్తులు వెలువ







**పోస్టులు తక్కువ దరఖాస్తులు ఎక్కువ**

**ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు మార్గం సుగమం**

**పారదర్శకంగా నియామకాలు జరపాలి**

మహబూబునగర్సెప్టెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. కొత్తగా ప్రభుత్వం తీసుకున్న ఈ ప్రీ ప్రైమరీ స్కూల్ పాఠశాలలో ఉద్యోగాల నియమాకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రీ ప్రైమరీ స్కూల్ లో ఒక టీచర్ తో పాటు ఆయా ను తాత్కాలిక పద్ధతిలో నియమించుకోవాలని టీచర్ ఉద్యోగానికి ఎనిమిది వేల రూపాయల జీతం ఆయా ఉద్యోగానికి 6 వేలు రూపాయలు జీతం చెల్లిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయడంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్. వనపర్తి. గద్వాల. నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ కార్యాలయంలో నిరుద్యోగ మహిళలు ఉద్యోగాల కోసం బారులు తీరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను విద్యాశాఖ వాడబోత కార్యక్రమాన్ని చేపడుతుంది. గతంలో ప్రీ ప్రైమరీ స్కూల్లో పని చేసి అనుభవం కలిగిన మహిళ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్లు ఆయా జిల్లాల్లోని విద్యాశాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలలో ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు మరో అదనంగా 790 పాఠశాలలను కూడా గుర్తిస్తూ ప్రభుత్వం నిర?యం తీసుకున్నట్టు తెలుస్తుంది. మొదటగా ప్రతి జిల్లాలో 20 నుంచి 30 పాఠశాలలను ఎంపిక చేసినట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ ప్రీ ప్రైమరీ స్కూల్లో నాలుగు సంవత్సరాలు నిండిన చిన్నారులకు ప్రవేశం ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకంగా ఒక తరగతి గదిని కేటాయిస్తూ అహ్లాదకరమైన వాతావరణంలో పోషక ఆహారంతో కూడిన విద్యను అందిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొన్నది. పూర్వ ప్రాథమిక ప్రీ ప్రైమరీ విద్య అమలకు ప్రభుత్వం ఇప్పటికే 33 కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించింది. వీటితోపాటు అదనంగా తెలంగాణ విద్య సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ టి జి ఈ డబ్ల్యు ఐ డి సి లో వినియోగించని నిధుల నుంచి 22. 62 కోట్ల రూపాయలను ఉపయోగించుకోవాలని ఉత్తర్వులో పేర్కొన్నది. మిగిలిన మొత్తం నిధులను సమగ్ర శిక్ష నుంచి విడుదల చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ పాఠశాలలో పనిచేయడానికి కేవలం మహిళా అభ్యర్థులు మాత్రమే స్థానికులుగా ఉంటూ ఇంటర్మీడియట్ ఉత్తీర?త తో పాటు అనుభవం కలిగిన సర్టిఫికెట్ గతంలో ప్రీ ప్రైమరీ విద్యలో పనిచేసిన అభ్యర్థులను ఎంపిక చేయాలని స్పష్టంగా పేర్కొన్నది. మధ్యాహ్నం భోజనం విద్య ఈ ప్రీ ప్రైమరీ స్కూల్లో అందిస్తున్నట్లు ఈ పాఠశాలలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణలో కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ తరగతుల నిర్వహణ ఆయా జిల్లాలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పర్యవేక్షణలో ఈ ప్రీ ప్రైమరీ స్కూల్ పాఠశాలలు కొనసాగుతాయని అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషక ఆహారంతో పాటు స్నాక్స్ ను మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ప్రభుత్వం పేర్కొన్నది ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న సందరరేలో ప్రీ ప్రైమరీ స్కూల్ పాఠశాలలో టీచర్ ఉద్యోగంతో పాటు ఆయా ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో మహిళలు కుప్పలు కుప్పలుగా దరఖాస్తులు చేసుకున్నారు. ఈ నియామకాలు అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోకుండా పారదర్శకంగా అనుభవం కలిగిన అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగం మహిళ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. అతి తొందరలోనే ప్రీ ప్రైమరీ స్కూల్ పాఠశాలలను ప్రారంభిస్తూ తగిన సిబ్బందిని నియమిస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలకు సౌకర్యాలు కల్పించాలి

**ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటాం :ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి సెప్టెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బందితో సౌకర్యాలు కల్పన, సిబ్బంది నియామకం, మెరుగైన వైద్య సేవలకు అధునాతన పరికరాలు ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యులు నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తద్వారా జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ప్రధానమని స్పష్టంచేశారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి అవసరమైన సిబ్బంది నియామకానికి,పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రిలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మహారాష్ట్ర నుండి ప్రజలు వైద్య సేవలకు వస్తుంటారని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలని ఆసుపత్రిలో ఉన్న సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుధ్యం, క్లీనింగ్ బాగా లేదని అన్నారు. మురుగు నీరు నిల్వలు లేకుండా డ్రైనేజీ పనులు చేపట్టి నీళ్లు బయటికి పంపేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సేవలకు ప్రజలు పెద్దఎత్తున వస్తున్నందున శానిటేషన్ పనులు నిర్వహణకు అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది నియామకానికి కావలసిన విభాగాల ప్రత్యేక వైద్యులను నియమిస్తామని తెలిపారు. ఇప్పటికే సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చొరవతో సి.టి స్కాన్ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే సి.టి స్కాన్ మిషన్ ను ప్రారంభించి రోగులకు సేవలు అందుబాటులోకి తెస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వైద్య సేవల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రిలో ఓపి సేవలు పెరిగాయని అన్నారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై మరింత ఫోకస్ చేయాలని స్పష్టం చేశారు. సింగరేణి సి ఎస్ ఆర్ నిధులతో వైద్య విద్యార్థుల కు బస్ సౌకర్యం నకల్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా జె వెంకటేశ్వర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, మైనింగ్ సంక్షేమశాఖ మంత్రివర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి గొల్ల కురుమల సమస్యపై వినతి పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్.

మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 2, పల్లె వెలుగు ఈరోజు భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మైనింగ్ సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి సమస్యపై వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మంత్రి వివేక్ సార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..... నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని గొర్రెలు మేకలు బర్రెలు 80% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని. పాడి పశువులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కులని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు పాడి పశువులకు నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన గొర్రె కాపరులకి 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 15 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని బిసి 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలని స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల విద్యా ఉద్యోగాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని మండలానికి ఒక వారసంత నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ జిల్లాకు ఒక మానస విక్రియ కేంద్రం కేటాయించ లని వినతి పత్రం పేర్కొన్నారు. అనంతరం కార్మిక శాఖ,మైనింగ్ సంక్షేమ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గొల్ల కురుమలకు తగిన న్యాయం చేస్తామని అన్నారు. సమావేశంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి రవి భీమారం మండల తాజా మాజీ జడ్పిటిసి భూక్య తిరుమల, లక్ష్మణ్ నియోజకవర్గ అధ్యక్షులు పోతం సమ్మన్న యాదవ్ మండల గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్, కొమ్ము లింగన్న యాదవ్, యూత్ అధ్యక్షులు మోహిని శ్రీనివాస్ యాదవ్, ఉప్పుమల్ల శ్రీనివాస్, కొత్త సత్తిరెడ్డి, ఫక్రుద్దీన్, రాజేష్, కృష? మూర్తి, పాల్గొన్నారు.



# ఆరో తారీకు ఎమ్మార్పీఎస్ మొగుళ్లపల్లి మండల కమిటీ ఎన్నిక



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్ 02 జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీని అలాగే వికలాంగుల కమిటీ మహిళల కమిటీల ను 6 వ తేదీనాడు ఎన్నుకోనున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు,ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి రేణిగుంట్ల సంపత్ విలేకరుల సమావేశంలోఅన్నారు. మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రేగొండలో,హైదరాబాదులో జరిగే వికలాంగుల పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని ఈ సందరరేగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి రామస్వామి, మంగళపల్లి శ్రీనివాస్, ఓదెలు,కల్లపెల్లి సాంబయ్య, నిమ్మల భద్రయ్య, జీడి సంపత్, రాజ్ కుమార్, జొన్న తిరుపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమం పట్టని కూటమి ప్రభుత్వం పై ఉద్యమిద్దాం.





**డాక్టర్ సుధీర్ దార.**

**వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త.**

నందికొట్కూరు సెప్టెంబర్ 2(పల్లెవెలుగు) రాష్ట్రంలో రైతన్నలు తాము పండిస్తున్న పంటలకు సరిపడా యూరియా రైతన్నలకు అందుబాటులో లేకపోవడంతో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల సంక్షేమం ఆలోచించకుండా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రైతన్నలు సిద్ధపడాలని వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుదీర్ దార పిలుపునిచ్చారు. దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందరరేగా పట్టణంలోనే పాత బస్టాండ్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ ధార వైసిపి నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్మనీయంగా నిలిచిపోయేలా పాలన కొనసాగించిన గొప్ప పరిపాలన నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కొనియాడారు. ఆయన ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు ఆరోగ్యశ్రీ, ఫీజు రివర్స్మెంట్, జల యజ్ఞం పేరుతో అనేక సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి ప్రజల మరియు రైతన్నల సంక్షేమం కోసం కృషిచేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. నేడు రాష్ట్రలో మునిపెన్నడు లేనివిధంగా కూటమి ప్రభుత్వ పాలనలో వ్యవసాయం సాగు చేసుకుంటున్నా రైతన్నలు సరిపడా ఏరియా అందుబాటు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ప్రభుత్వం సరఫరా చేసే అరకొర యూరియా కూడా బ్లాక్ లో 400 నుండి 500 రూపాయల కు కొన్ని పరిస్థితి ఏర్పడడానికి రైతులకు సంక్షేమంపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనడానికి నేడు రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులే నిదర్శనమన్నారు. రైతుల సంక్షేమం పట్టని ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రైతన్నల సంక్షేమం కోసం త్వరలోనే వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ మొదలుపెడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా నాయకులు గుజ్జుల రమేష్ నాయుడు,వైసిపి నాయకులు మన్సూర్ భాష, కోకిల రమణారెడ్డి,కౌన్సిలర్స్ నాయబ్, అల్లూరి కృష?, ఎస్సీ సెల్ నియోజవర్గం నాయకులు మార్కెట్ రాజు, యూత్ నాయకులు లడ్డు, విద్యార్థి యువజన విభాగం నాయకులు మాధురి గౌడ్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్లూస్టార్ యూత్ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు బహుమతులు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు - సిర్సనగండ్ల శేఖర్

వెల్దండ సెప్టెంబర్ 02 (పల్లె వెలుగు ) : వెల్దండ మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో బ్లూస్టార్ యూత్ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ యువనాయకుడు సిరసనగండ్ల శేఖర్ అధ్యక్షత వహించి పోటీల్లో పాల్గొన్న అందరికీ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లూస్టార్ యూత్ కమిటీ సభ్యులు జంగిలి ప్రసాద్,తాంద్ర రాజేష్, బిట్టి సైదులు, మక్కపల్లి యాదగిరి, కొప్పు నరసింహ, నాగిల్ల శివరాజ్, బిట్టి వెంకటేష్, బిట్టి గోపాల్, కూన భాస్కర్, కట్ట అనిల్ కుమార్, దండు శివకృష?,కర్నెకంటి మహేష్ సిరిసినగండ్ల చరణ్, కురుమిద్దె సాయి కుమార్,గంగపోగు సాయికుమార్, కుర్మిది సురేష్,గంగపోగు అనిల్, తాంద్ర అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు కృషి అందరికీ ఆదర్శనీయం

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాజు**

భీమవరంచీఫ్ బ్యూరో: సెప్టెంబర్ 2,పల్లె వెలుగు చిన్ననాటి పరిస్థితులు అనుకూలంగాలేకున్నా నేడు ఐఏఎస్ గా ఎంపిక కావడం వెనుక డిఆర్వో మొగలి వెంకటేశ్వర్లు కృషి అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేస్తూ ఇటీవల కన్ఫర్డ్ ఐఏఎస్ గా పదోన్నతి పొందిన డిఆర్వో వెంకటేశ్వర్లు కు మంగళవారం భీమవరం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతులు మీదగా ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు చిన్నతనంలోనే తల్లిని కోల్పోవడం, ప్రత్యేక పరిస్థితులలో వివిధ వసతి గృహాలలో విద్యను అభ్యసించినా, ఎక్కడా వెనుకడుగు వేయకుండా అంచెలంచెలుగా నేడు ఐఏఎస్ శిఖరాన్ని అందుకోవడం చాలా గర్వించదగిన విషయం అన్నారు. ఎంతోమంది విద్యార్థులకు వీరి జీవితం ఒక మార్గదర్శకం అన్నారు. అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నను రాణించలేని పరిస్థితుల్లో నేడు యువత ఉన్నదని, ఇటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. మంచి స్నేహభావంతో, చిరునవ్వుతో మెలిగే వీరు పనిలో కూడా అంతే శ్రద్ధ కనపరచి జిల్లా యంత్రాంగానికి మంచి సర్వీస్ అందించారని, జిల్లాకు మంచి పేరు తెచ్చారని కొనియాడారు. వీరికి రాష్ట్ర సచివాలయంలో, జిల్లాలలో పనిచేసిన అనుభవం ఉందని, రానున్న రోజుల్లో ప్రజలకు మరింత సేవలను అందించాలని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారికి పదోన్నతి, గౌరవం తప్పకుండా లభిస్తాయన్నారు. దీనికి నిదర్శనం మన డిఆర్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. వెంకటేశ్వర్లుకు ఐఏఎస్ గా పదోన్నతి అంటే అది మరో గొప్ప బాధ్యత అన్నారు. గత అనుభవాలను మేళవించి కచ్చితంగా బాగా రాణిస్తారని నమ్మకం నాకు ఉందన్నారు. వెంకటేశ్వర్లు పనిచేసే విధానం చాలా పాజిటివ్ గా ఉంటుందన్నారు. ఫైల్ డీల్ చేయడంలో చాలా ఎఫిషియెంట్ గా ముందుకు వెళ్లడం చూశానన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈసన్మాన కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, భీమవరం, నరసాపురం ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. .

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com